# కర్నూలు । నంద్యాల



వార్త



9 సెప్టెంబర్ , 2022 శుక్రవారం పేజీలు 4


## సంపూర్ణ పారిశుద్ధ్యంపై దృష్టిపెట్టండి..

**- విడియోకాన్ఫరెన్స్‌లో పిఆర్ గ్రామీణాభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ..**



**నంద్యాల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధ్య చర్యలు చేపట్టి పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు దృష్టిసారించాలని రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. గురువారం వెలగపూడి నుంచి ప్రిన్సిపల్ సెక్రటరీతో పాటు కమిషనర్ కోన శశిధర్‌తో కలిసి విడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్, పిఆర్ ఎస్ఇ రాంమోహన్, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, డిపిఓ శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యుఎస్ఇ మనోహర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధ్యమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైయస్ఆర్ హెల్త్‌క్లినిక్‌లు, డిజిటల్ లైబ్రరీలు తదితర భవనాల పురోగతిపై చర్చించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన 1083 ప్రయార్టీ భవనాల నిర్మాణాలకు సంబంధించి గడువులోగ పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 269 గ్రామ సచివాలయ భవనాలు, 131 రైతు భరోసా కేంద్రాలు, 82 వైయస్ఆర్ హెల్త్‌క్లినిక్‌ల భవనాల నిర్మాణాలు పూర్తిచేశామని తెలిపారు. మిగిలినవి వివిధ దశల్లో నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. గ్రామాల్లో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాలన్నీ పకడ్బందిగా చేపట్టి పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.





**కులమతలకు అతీతంగా కుటుంబ సభ్యులతో వైభవంగా కన్నుల విందుగా.. చిందులతో అట్టహాసంగా వినాయక్ ఘాట్ దగ్గర రాత్రంతా.. ప్రశాంతంగా గంగమ్మ ఒడిలోకి నగర ప్రజలు విగ్నేశ్వరులను నిమర్జనం ముగించుకున్నారు.**

కర్నూలు నగరంలోని రాంబోట్ల దేవాలయం వినాయకుడికి గురువారం నిమర్జనం సందర్భంగా ఆనవాయితీ ప్రకారం రాంబోట్ల దేవాలయం దగ్గర ఉన్న విగ్నేశ్వరుని మొట్టమొదటగా స్థానిక రాజకీయ నాయకులు అయిన మాజీ రాజ్యా సభ సభ్యుడు టిజి వెంకటేష్ ఎంపి సంజీవ్ కుమార్ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి,హాఫీజ్ ఖాన్ నగర మేయర్ బివై రామయ్య మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్ రెడ్డి బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించి వినాయకుడి ఊరేగింపు మరియు నిమర్జనాన్ని ప్రారంభించారు.

**కర్నూలు ప్రభాతవార్త :**





# గంగమ్మ ఒడిలో.. గణనాథుడు..!


• వివరాలు 2లో


## వైసీపీ పాలనలో.. ప్రభుత్వ ఆస్తులు హాంఫట్..!

**- ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేసిన సర్పంచ్**

**- పర్యవేక్షించాల్సిన విద్యాశాఖ అధికారులు ఎక్కడ...?**

**- మండిపడ్డ మాజీ జెడ్పీటీసీ, టీడీపీ నాయకురాలు నారాయణమ్మ**

**పాణ్యం, సెప్టెంబర్08, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఇందిరచెంచు కాలనీలో ఐటీడీఏ నిధులతో గిరిపుత్రులు విద్యాభివృద్ధి కోసం 2012-13 సంవత్సరంలో పాఠశాలను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఆ పాఠశాలలో గిరిపుత్రులు విద్యనభ్యసించేవారు. 2016 సంవత్సరంలో ఆ స్థలంలోని పాఠశాలను మరొకచోటుకు ఐటీడీఏ శాఖ సహకారంతో విద్యా శాఖ అధికారులు మార్చారు. ప్రస్తుతం పాత పాఠశాల స్థలంపై వైసీపీ నాయకుల కన్ను పడింది. గ్రామాభివృద్ధి కోసం గ్రామ ప్రజలచేత ఎన్నుకోబడ్డ గ్రామ ప్రథమ పౌరురాలు అయిన సర్పంచ్ దంపతులు ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిందిపోయి ప్రభుత్వ ఆస్తులనే అధికార పార్టీలో ఉన్నా మన్న అహంకారంతో ప్రభుత్వ ఆస్తిని కబ్జా చేసిన సంఘటన జరగడం బాధాకరమని మాజీ జెడ్పీటీసీ, టీడీపీ నాయకురాలు నారాయణమ్మ మండిపడ్డారు. ఈమేరకు గురువారం ఆమె విలేకరులను పిలిచుకుని సర్పంచ్ దంపతులు కబ్జా చేసిన స్థలం వద్దకు తీసుకెళ్లి పాఠశాల బిల్డింగ్‌ను చూపుతూ వైసీపీ పాలనలో జరుగుతున్న అరాచకాలను, ఆక్రమణలను, అక్రమాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం పాఠశాలను ఏర్పాటు చేస్తే తిరిగి అదే పాఠశాలను ఆకర్షణీయమైన ఇంటిగా తయారు చేసుకుని మాకు అడ్డు చెప్పేది ఎవరూ లేరంటూ సర్పంచ్ దంపతులు ప్రభుత్వ ఆస్థిని కబ్జా చేయడం ఏమిటని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన విద్యా శాఖ అధికారులు ఎక్కడ ఉన్నారని ఆమె ప్రశ్నించారు. అప్పనంగా ప్రభుత్వ ఆస్తులను ఆక్రమణలు చేస్తుంటే విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంఘ టన స్థలంలోకి తాను వస్తే తప్పా విద్యా శాఖ అధికారుల్లో చలనం కలిగిందని, ఇన్ని సంవత్సరాలు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వానికి విద్యాశాఖ అధికారులు ఒత్తాసు పలకకుండా ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని ఆమె కోరారు. ప్రస్తుతం ఆక్రమణకు పాల్పడిన గ్రామ సర్పంచు దంపతులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అందుకు సహకరించిన విద్యా శాఖ అధికారులపై కూడా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ విషయంపై పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామన్నారు. అంతే గాకుండా చెంచుకాలనీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన కొన్ని సంవత్సరాల క్రితం స్టోర్ రూమ్‌లను కబ్జా చేసి, అందు లో సర్పంచ్‌కు సంబంధించిన బంధువులు కాపురం ఉంటున్నారని ఆమె మండిప డ్డారు. ఇంత ఆక్రమణలకు పాల్పడుతున్నా అధికారులు పట్టించుకోకుండా ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ అధికారులు ఈ ఆక్రమణలపై విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగేశులు, కుమార్‌రెడ్డి, ఏఐఎఫ్‌బీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు వనం వెంకటాద్రి, ఆర్‌పీఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## అసాంఘీక కార్యాకలాపాలపై ఉక్కుపాదం మోపాలి

**- జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి**



**నంద్యాల,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా సబ్‌డివిజన్ పరిధిలోని గోస్పాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ అకస్మికంగా తనిఖీచేశారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శాంతిభద్రతల విషయంలో ఎక్కడా రాజీలేకుండా పనిచేయాలని ఆదేశించారు. అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారించాలని గుట్కా, మట్కా, నాటుసారాయి తయారీ, రవాణా అక్రమ మద్యం, పిడిఎస్ రైస్ అక్రమ రవాణాను పూర్తిగ నియంత్రించాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని, చట్టపరిధిలో వారికి న్యాయం చేయాలని ఆదేశించారు. మహిళలకు సంబంధించిన కేసులు ఫిర్యాదులు వచ్చినప్పుడు త్వరగా స్పందించి పరిష్కారం అయ్యేలా కృషిచేయాలన్నారు. మహిళల భద్రతో ప్రభుత్వం రూపొందించిన దిశయాప్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్ చేసుకొని అపద సమయంలో ఈయాప్ వల్ల మహిళలకు కలిగే ప్రయోజనాలు తెలియజేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషిచేయాలని, ప్రమాదాల నివారణపై వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని గోస్పాడు స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను ఆదేశించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పలురికార్డులను తనిఖీచేశారు.

**ఫ్యాక్షన్ గ్రామమైన జిల్లెలలో పోలీస్‌పికెట్ తనిఖీ:** గోస్పాడు మండల పరిధిలోని జిల్లెల గ్రామం ఫ్యాక్షన్ గ్రామంగా ము ద్రపడింది. గతంలో ఈగ్రామంలో కొన్ని సంఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో జిల్లా ఎస్పీ గురువారం గ్రామంలో పోలీస్‌పికెట్‌ను అకస్మికంగా తనిఖీచేశారు. గ్రామ పరిస్థితుల గురించి పోలీసులతో చర్చించారు. పికెట్ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గస్తీ నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఫ్యాక్షన్‌కు దూరంగా ప్రశాంతంగా జీవించాలని కోరారు. ఏదైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తేవాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు.

## వాలంటరీ చేతివాటం.. పెన్షన్ స్వాహా..!

**- తండ్రి జోక్యంతో తిరిగి వాపస్ ఇచ్చిన వైనం**

**బండిఆత్మకూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మండల పరిదిలోని ఈర్నపాడు గ్రామంలో గ్రామసచివాలయం 10వ క్లస్టర్‌కు చెందిన వాలంటరీ ఎర్రం మనోజ్‌కుమార్‌రెడ్డి సెప్టెంబర్ నెలకు పంపిణీ చేయాల్సిన పెన్షన్ డబ్బును రూ.10 వేలు పంపిణీ చేయకుండా గ్రామ సచివాలయంలో జమచేయకుండా వాడుకున్నట్లు తెలియడంతో పంచాయితీ సెక్రటరీ నోటీసులు జారీచేశారు. ఈవిషయం సోషల్‌మీడియాలో హాల్‌చల్‌కావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి హానిఫ్‌ఖాన్, ఇఓఆర్డీ శ్రీనివాసులు గ్రామంలోని లబ్దిదారులను విచారించారు. గతంలోకూడ ఇలాగే చేశారని అరోపణలు వినిపించాయి. అయితే అధికారులు విచారించే సమయానికి వాలంటీర్ తండ్రి తమకురావాల్సిన పెన్షన్ డబ్బులు ఇచ్చారని అధికారులకు తెలిపారు. దీంతో అధికారులు చేసేది ఏమిలేక వెనుతిరిగారు. మండలంలో పలు గ్రామాల్లో కూడ ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి.



సచివాలయ ఉద్యోగులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బందికి సమన్వయం లేకపోవడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. కొన్నిగ్రామాల్లో బొటనవేలు ముద్ర వేస్తున్న వాలంటీర్లు పదిరోజుల తరువాత కూడ పెన్షన్ ఇచ్చిన సంఘటనలు జరుగుతున్నాయని పెన్షన్‌దారులు వాపోతున్నారు.



## యథేచ్ఛగా తరలి పోతున్న.. రేషన్ బియ్యం

**నందికొట్కూరు,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** చౌక దుకాణాల నుండి పేదలకు అందాల్సిన రేషన్ యథేచ్ఛగా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నాయి. పట్టణంలో పలుచోట్ల గిడ్డంగులను ఏర్పాటు చేసుకొని అక్కడికి ఎడ్ల బండ్ల ద్వారా చేర్చుకొని అనంతరం లారీల ద్వారా పక్క రాష్ట్రాలకు, ఇతర జిల్లాలకు తరలిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారుల ఉదాసీనత, చేతివాటంతో అక్రమ వ్యాపారుల ఆటలు మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నది. రోజు నందికొట్కూరు నుండి పెద్ద ఎత్తున లారీలలో రేషన్ బియ్యం తరలిస్తున్నట్లుగా తెలిసింది. రూ.200 నుండి రూ.400వరకు 50 కేజీల బియ్యం బస్తాను దళారీలు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలించి అక్కడ భారీగా సొమ్ము చేసుకుంటున్నట్లుగా చర్చించుకుంటున్నారు. రేషన్ బియ్యం సేకరణలో అక్రమ వ్యాపారస్తులు కొత్త మార్గం ద్వారా అంటే ఇంటి వద్దకు వచ్చే వాహనం వద్దనే వేలి ముద్ర వేసి వారికి రేషన్ అమ్ముతున్నారని తెలిసింది. అలాగే మరి కొంత మంది కేవలం రేషన్ కార్డు రద్దు కాకుండా చూచుకునేందుకు వేలి ముద్ర మాత్రమే వేసి రేషన్ వదిలి పెట్టడంతో రేషన్ అక్రమ వ్యాపారస్తులకు సులభ తరహాలో రేషన్ సమకూరుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారుల ఉదాసీనత వలన రేషన్ తరలిపోతున్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవలే ఓ గౌడన్‌లో భారీగా బియ్యం పట్టుబడిన ఆ విషయం బయటికి పొక్కకుండా జాగ్రత్త పడినట్లుగా భాహాటంగానే చర్చించుకుంటున్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న తుంగభద్ర నది..

**- 28 గేటు ఎత్తిన డిబి డ్యాం అధికారులు**

**- I.25 లక్షలు కొనసాగుతున్న ప్రవాహం**

**- నదీ ప్రవాహాన్ని పరిశీలించిన అధికారులు**



**మంత్రాలయం,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి ఆనుకొని ఉన్న తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తోంది. కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు టిబి డ్యాం పూర్తిస్థాయిలో నిండింది. తద్వారా టిబి డ్యాం అధికారులు టిబి డ్యాం 28 గేట్లను ఎత్తి సుమారు 1.25 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం తుంగభద్ర నది ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. తుంగభద్ర నదిలోకి భక్తులు ఎవరూ వెళ్ళకుండా శ్రీమఠం అధికారులు మైకుల ద్వారా హెచ్చరికలు చేస్తున్నారు. మంత్రాలయం నది పక్కనే ఉన్న గంగమ్మ దేవాలయాన్ని వరదనీరు చుట్టుముట్టింది. పోలీసులు, రెవిన్యూ, సిడబ్ల్యుసి అధికారులు ఎప్పటికప్పుడు నదీ ప్రవాహాన్ని పరిశీలిస్తున్నారు. గత 15 రోజుల క్రితం తుంగభద్ర నదికి భారీ వర్షపు నీరు వచ్చి రైతుల పంటలను దెబ్బతీసింది. మరోసారి నదికి భారీగా వరదనీరు రావడంతో నదీతీర గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా నదీతీర గ్రామాలైన టి.నారాయణపురం, కాచాపురం, రాంపురం, మాధవరం, మంత్రాలయం, నది కైరవాడి తదితర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. తుంగభద్ర నది ప్రమాదకరంగా ప్రవహిస్తుండడంతో నదిలోకి ప్రజలు ఎవరూ వెళ్ళరాదని అధికారులు తెలియజేశారు. నదిలో నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో నదీతీరంలో రైతులు సాగుచేసిన పంట పొలాల్లోకి వరదనీరు వచ్చిచేరింది. ముఖ్యంగా నదీతీరంలో వరిపంట అధికంగా రైతులు సాగుచేశారు. ఈ వరదనీటికి వరిపంట పూర్తిగా నష్టపోయినట్లేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు. తుంగభద్ర నది నీటి ప్రవాహాన్ని తహశీల్దార్ చంద్రశేఖర్ పరిశీలించారు. నదిలోకి ఎవరూ వెళ్ళకుండా చూడాలని రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు.

# టిడిపి పార్టీ ప్రతిష్టను నిలబెడదాం.. ఎన్నికల్లో విజయం సాదిద్దాం

**నంద్యాల విద్య, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** నంద్యాల నియోజకవర్గంలోని టిడిపి పార్టీని అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో అఖండ విజయాని న్న సాధించేందుకు కలిసికట్టుగా కృషిచేయాలని నంద్యాల నియోజక వర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా బిసి సెల్ కార్యదర్శుల, అధికార ప్రతినిధుల నియమకాలు జరిగాయి. ఇందులో నంద్యాల టిడిపి పార్టీ 10 వార్డు ఇన్‌చార్జ్ గోవిందనాయుడుకు టిడిపి బిసిసెల్ రా ష్ట్ర అధికార ప్రతినిధిగా నియామకం జరిగింది. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూమాను కలిసి తనను అధికార ప్రతినిధిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని బటన్‌నొక్కుడు ముఖ్యమంత్రిగా పేరుగాంచారని పేర్కొన్నారు. పేద ప్రజలపై నిత్యావసర వస్తువుల ధరలు పెంచారని డీజిల్, పెట్రోల్, గ్యాస్, ఆర్టీసి బస్సు చార్జీలు పెంపుపై ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటూ రాబోయే ఎన్నికలను అందరం కలిసికట్టుగా ఐక్యమత్యంతో విజయం సాధించేందుకు కృషిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి నాయకులను అసుపత్రిలో పరామార్శించిన భూమా: పార్టీ సీనియర్ నాయకులు గోస్పాడు మండలం జూలేపల్లె మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి అనారోగ్యంతో నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండగా గురువారం మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పరామర్శించారు. గత కొన్ని సంవత్సరాలుగా టిడిపి పార్టీలో ఉంటూ అనాటి ఎమ్మెల్యే, ఎంపీలైన భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డిల అనుచరుడిగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. మాజీ ఎంపిటిసిగా తనకుమారుడు భాస్కర్‌రెడ్డిని గెలిపించుకున్నారు. అలాగే సీనియర్ నాయకులు మామిళ్ల నాగరాజు గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్నాడని విషయం తెలుసుకుని ఇంటివద్దకు వెళ్లి ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసకుని త్వరగా కోలుకోవాలని కోరారు.



## గంగమ్మ ఒడిలోకి..

**కల్లూరు,సెప్టెంబర్,08, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని రాంబోట్ల దేవాలయం వినాయకుడికి గురువారం నిమర్జనం సందర్భంగా ఆనవాయితీ ప్రకారం రాంబోట్ల దేవాలయం దగ్గర ఉన్న విగ్నేశ్వరుని మొట్టమొదటగా స్థానిక రాజకీయ నాయకులు అయిన మాజీ రాజ్యా సభ సభ్యుడు టిజి వెంకటేష్ ఎంపి సంజీవ్ కుమార్ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి,హాఫీజ్ ఖాన్ నగర మేయర్ బివై రామయ్య మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్ రెడ్డి బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించి వినాయకుడి ఊరేగింపు మరియు నిమర్జనాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గత సంవత్సరం కరోనా కారణంగా నిబంధనలతో నగర ప్రజలు పూర్తి స్థాయిలో వినాయకుని విగ్రహ ప్రతిష్ట నిమర్జన కార్యక్రమాలు స్వేచ్ఛతో జరగగకపోయిన ఎంతో బ్రహ్మాండంగా ఊరేగింపు కార్యక్రమాన్ని జరపడం ఒక ఎత్తు. ప్రస్తుతం వినాయకుని పండుగ నిమర్జనం కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో కులమతలకు అతీతంగా కుటుంబ సభ్యులతో ఘనంగా వైభవంగా కన్నుల విందుగా ఆనందంగా నగర ప్రజలు విగ్నేశ్వరుడి ఊరేగింపు నిమర్జనం ముగించుకున్నారు. గురువారం కర్నూల్ నగరంలోని ప్రతి గల్లీలో ఏర్పాటు చేసిన వినాయకులను ఎంతో భక్తిశ్రద్ధలతో చిందులతో ఎంతో అట్టహాసంగా నగర ప్రజలు వినాయకులను వినాయక్ ఘాట్ దగ్గర నిమర్జనం కన్నుల పండుగగా రాత్రంతా సంభంధిత అధికారులు ఎవరివి వృత్తి ధర్మ వారు నిర్వర్తించి ప్రశాంతంగా గంగమ్మ ఒడిలోకి విగ్నేశ్వరులను చేర్చారు.నగరంలో ఇంత వైభవంగా విఘ్నేశ్వరుడు పండుగ జరుపుకోవడం చాలా ఆనందించాల్సి న విషయమని పేర్కొన్నారు.అలాగే ఎక్కడ కూడా అల్లర్లకు పాల్పడకుండా శాంతిభద్రలతో నిమర్జనం కార్యక్రామాన్ని కట్టు దిట్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేసిన ఎస్పీ సిద్ధర్థ కౌశల్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు విఘ్నేశ్వరుడి బృందం తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య



**క్రిష్ణగిరి, సెప్టెంబర్8, ప్రభాతవార్త :** మండల పరిదిలోని అమతకతాడు గ్రామానికి చెందిన రైతు బోయ అనుగొండ బాలాజీ(22)అనే యువరైతు వ్యవసాయంలో వస్తున్న నష్టాలకు భరించలేక పురుగుల మందు త్రాగి ఆ త్మహత్య చేసుకున్నాడు.కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు తనకున్న పొలంలో పత్తి,వేరుశనగ,ఆముదం తదితర పంటలను సాగుచేసేవాడన్నారు. గత మూడేళ్లుగా వ్యవసాయ ంలో వస్తున్న నష్టాలకు అప్పులకు దానికి తోడు వడ్డీలు జమకావడంతో సుమారు 8లక్షల మేర అప్పులు అయినాయి.అప్పు తీర్చే మార్గం కనిపించక పోవడంతో జీవితంపై విరక్తి చెం ది 7వ తేదిన పొలానికి వెళ్లి పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడినాడు.కుటుంబ సభ్యలు గమనించి చికిత్స నిమిత్తం డోన్ వైద్యశాలకుతరలించారు.అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు.అక్కడ కోలుకోలేక గురువారం మరణించినాడు.తల్లి అనుగొండ సుంకులమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు న మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ చంద్రశేఖర్‌రెడ్డి పెర్కొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి-బ్రహ్మనందాచారి

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్8,ప్రభాతవార్త:** మండలంలోని చెరువుపల్లె ఉర్దూ పాఠశాల విద్యార్థులకు జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెఎస్ఎస్ బ్రహ్మానందాచారి ఆధ్వర్యంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి భక్త మండలి సహకారంతో విద్యార్థులకు నోటుపుస్తకాలు,పెన్నుల పంపిణీ చేశారు.అనంతరం ప్లాస్టిక్ వాడకం పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో బ్రహ్మానందాచారి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల మానవళికే కాకుండా సమస్త జీవరాశులకు నష్టమని భారతదేశంలో ఉన్న 130కోట్ల మంది జనాభా ప్లాస్టిక్ కవర్లు వాడినా అవి భూమిలో కలిసిపోవని భవిష్యత్ తరాలకు అనారోగ్యం కలిగిస్తుంద న్నారు. ప్రజలు ఆలోచించి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఆయన కోరారు.ఉర్దూ పాఠశాల హెచ్‌ఎం ఎస్.అబ్దుల్ రహీమ్ పాఠశాల విద్యార్థులకు నోటుపుస్తకాలు,పెన్నులు పంపిణీ చేసిన వీరబ్రహ్మేంద్రస్వామి భక్త మండలి మరియు బ్రహ్మానందాచారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.బాషా,ఎస్.నౌషద్ బేగ్,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర జ్ఞానం వల్లనే ప్రపంచం విరాజిల్లుతుంది

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్8,ప్రభాతవార్త:** అక్షరం పరబ్రహ్మ స్వరూపమని,అక్షరం స్థిరంగా ఉండి అక్షర జ్ఞానం వల్లనే ప్రపంచం విరాజిల్లుతుందని డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు సూర్యనారాయణరెడ్డి అన్నారు.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగుశాఖ ఆధ్వర్యంలో గురువారం అంతరా ్జతీయ అక్షరాస్యతా దినోత్స వం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నో రాష్ట్రాలలో నిరక్ష్యరాసుల సంఖ్య ఎక్కువగానే ఉందని వారికి అక్షర జ్ఞానం అందించినట్లుయితే వారిలో మార్పు వస్తుందని తద్వారా సమాజ మార్పు కూడా వస్తుందన్నారు.అలాగే డాక్టర్ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ ప్రతిఒక్కరికి అక్షర ప్రసాదాన్ని అందించాలని అలాంటి ధృఢమైన సంకల్పాన్ని కలిగి నిరక్ష్యరాస్యతను రూపుమాపి జ్ఞానం వెలిగించాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరెడ్డి,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## 11వరకు చేయూత దరఖాస్తులకు సమయం

**కోవెలకుంట్ల,సెప్టెంబరు 8,ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని 45 సంవత్సరాల మహిళకు జగనన్న చేయూతకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 11వరకు సమయం ఇచ్చారని యంపిడిఓ మహమ్మద్‌దౌలా చెప్పారు. గురవారము అయన తన కారా ్యలయం విలేకర్లతో మాట్లాడుతూ నవరత్నాల్లో బాగంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో ఒకటైన జగనన్న చేయూతకు దరఖాస్తులు చేసుకోవడానికి ఈనెల 11వరకు గడవు ఉందని చెప్పారు. కావున మండలంలో ఉన్న యస్సి,యస్టి, బిసి, మైనార్టి లకు చెందిన 45 సంవత్సరాలు నిండిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. అయా వార్డు వాలంటరీలను తమకు చెందిన అదాయ, కులదృవీకరణ, అదారు కార్డులను అందించాలని అయన చెప్పారు.

## వినియోగదారుల జనచైతన్య సదస్సు

**నంద్యాల హాస్పటల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో రావూస్ కళాశాల నందు గురువారం నిర్వహించిన సెల్ వినియోగదారుల అవగాహన సదస్సు కార్యక్రమం జరిగింది. పిఎస్ఎస్ ఎడ్యూకేషనల్ సొసైటి అధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జాతీయ అవార్డు గ్రహీత డా.బత్తుల సంజీవరాయుడు మాట్లాడుతూ సెల్‌వినియోగదారులు ప్రయోజనాలు కాపాడడం, నాణ్యమైన సేవలు అందించడం ఎప్పటికప్పుడు వినియోగదారులు అవసరాలను గుర్తించి కాలానుగుణంగా నిబంధనలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో రావూస్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకయ్య, బిఎస్ఎన్ఎల్ జిల్లా అధికారి ఎస్‌బిఎఫ్ వేణుగోపాల్, ప్రముఖ సైకాలజిస్టు తుమ్మల పుల్లయ్య, కూచిపూడి నాట్యాచార్యులు సురేశ్, వినియోగదారుల నాయకులు అమీర్‌బాష, విశ్రాంత ఉపాధ్యాయులు నీలకంఠాచారి, పిఎస్ఎస్ ఎడ్యూకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటి సిబ్బంది పాల్గొన్నారు.

## వరదనీటితో ఉధృతంగా తుంగభద్రమ్మ

**– 28గేట్ల ద్వార దిగువకు నీరు విడుదల**

**హొళగుంద,సెప్టెంబరు 8,ప్రభాతవార్త :** ఆంధ్ర,కర్ణాటక,తెలంగాణ ప్రాంతాలు ఉమ్మడి జలాశయం తుంగభద్ర జలాశయానికి జలాశయంపై ప్రాంతాల్లో ఉత్తర కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవడంతో జలశయానికి ఉన్న 33గేట్లలో 28గేట్ల ద్వారా దిగువ ప్రాంతం తుంగభద్ర నదికి వరద నీటిని విడుదల చేస్తున్నట్లు బోర్డు అధికారులు తెలియజేశారు. జలాశయంపై ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండ వర్షాలు కురుస్తున్నాయని,జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకోవడంతో జలాశయానికి చేరుతున్న వరద నీటిని 20గేట్లను రెండున్నర అడుగుల మేర మరో 8గేట్లను ఒకటిన్నర అడుగు మేర పైకెత్తుతూ సుమారు 83426వేలకు పైగా క్యుసెక్కుల నీటిని దిగువ ప్రాంతం తుంగభద్ర నదికి విడుదల చేశామని బోర్డు అధికారుల తెలిపారు. అదేవిధంగా జలాశయంలోకి 61667క్యుసెక్కులకు పైగా నీరు వచ్చి చేరుతుండ దంతో జలాశయానికి సంబంధించి విడుదల కానున్న కాలువలకు 8761వేల క్యుసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందని అధికారులు అన్నారు. 6గంటల సమయానికి జలాశయం నందు 1625అడుగు లకు గాను 102.777టిఎంసిల నీరు జలాశయం నందు నిల్వ ఉందని బోర్డు అధికారులు అన్నారు.



## 10న ఆత్మహత్యల నివారణ దినోత్సవం

**నంద్యాల హాస్పటల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఈనెల 10వ తేదిన అత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పరస్కరించుకొని 9, 10 తేదిల్లో ఉచిత ఫోన్ ఇన్ 9440985529 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సైకాలస్టు తుమ్మల పుల్లయ్య గురువారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఉచిత అవగాహన కార్యక్రమాలు రెండురోజుల పాటు నిర్వహిస్తామని ఈసందర్భంగా తెలిపారు.

## గాజులదిన్నె ప్రాజెక్టులో చేపలను వదిలిన అధికారులు

**గోనెగండ్ల సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:** చేపల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడు అందజేస్తామని ఫిషరిష్ డెవలప్‌మెంట్ అధికారి చంద్రయ్య, అరుణాకాంతిలు అన్నారు, గురువారం గాజులదిన్నె ప్రాజెక్టు నందు గాజులదిన్నె మత్స్యసహకారం సంఘం ఆధ్వర్యంలో 12,50 లక్షల చేపల సీడ్‌ను వదిలారు, ప్రాజెక్టు చేపలు పెరగడానికి మరో ఆరుమాసాలు వరకు పద్దుతుందన్నారు, ఈసందర్భంగా మత్స్యసహకార సంఘం అధ్యక్షులు తలారి రంగస్వామి మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో చేపలను పెంచి తరువాత అమ్మడం జరుగుతుందని దీని ద్వారా చేపల సంఘం సభ్యులందరికి జీవన ఉపాది కలుగుతుందని ఈసంఘంలో 350 మంది సభ్యులు ఉనా న్నరన్నారు, చేపలు పెంచడానికి తమ వంతు సలహాలు సూచలనులు అందజేస్తమని చంద్రయ్య తెలిపారు, ఈకార్యక్రమంలో రంగస్వామి, సంఘం ఉపాధ్యక్షుడు గంజహళ్లి బడెసా కార్యదర్శి మునిస్వామి,తిక్కయ్య, రవి, వెంకటేశ్వర్లు, రాముడు, రంగముని, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు,

## ఆరోగ్యం మెరుగు పడాలని ప్రత్యేక పూజలు



**ఎమ్మిగనూరు రూరల్ సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండల పరిధిలోని కంధనాతి గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి ఆరోగ్యం మెరుగు పడాలని గ్రామ ప్రజలు కులాలకు అతీతంగా చెన్నకేశవ స్వామి దేవాలయం నందు 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బళ్లారి నుండి తన సొంత గ్రామమైన కంధనాతికి గత నెల 19వ తేదిన బయలుదేరి వస్తుండగా మార్గమధ్యలో ఆస్పరి రైల్వే గేట్ దగ్గర ప్రమాదవ శాత్తు యాక్సిడెంట్ జరిగింది. దీంతో గాయపడిన భాస్కర్ రెడ్డిని అందుబాటులో ఉన్న ఆదోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో కర్నూలు వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కిమ్స్ హస్పటల్‌కు తరలించడం జరిగింది. గ్రామ ప్రజలకు ఎంతో మేలు చేసిన భాస్కర్ రెడ్డి ఆరోగ్యం మెరుగుపడటంతో గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## 13న మండల సర్వసభ్య సమావేశం

**దేవనకొండ,సెప్టెంబరు 8,ప్రభాతవార్త :** ఈ నెల 13వ తేదిన మండల సర్వసభ్య సమావేశంను స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో మండల ఎంపిపి లక్ష్మిదేవి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ ఎంపిడిఓ ఈద్రుశ్‌భాష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వసభ్య సమావేశంలో వ్యవసాయం,ఆర్‌డబ్ల్యుఎస్,గృహ నిర్మాణం,ప్రాథమిక విద్య,ఉపాధి హామీ పథకం,పారిశుద్యం, వెలుగు,ప్రజా రోగ్యం,పశుపోషణ,స్త్రీ,శిశు సంక్షేమం,రెవెన్యూ శాఖ,పంచాయతీరాజ్ శాఖ, విద్యుత్ తదితర అంశాలపై చర్చిస్తున్నట్లు తెలియజేశారు. కావున మండలంలోని జడ్‌పిటిసి,ఎంపిపి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి..!

**– తెదేపా కార్యకర్తలను కలిసి సమస్యలు తెలుసుకున్న సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు**



**ఆలూరు రూరల్,సెప్టెంబరు 8,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు అన్నారు. గురువారం ఆలూరు మండలంలోని అరికెర, హులేబీడు, హత్తిబెళగల్, మణేకుర్తితో పాటు హొళగుంద మండలంలోని హెబ్బటం, సులువాయి, విరుపాపురం, ముద్దటమాగి, హొళగుంద తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. తెదేపా కార్యకర్తల ద్వార ఆయా గ్రామాల్లోని సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిన ప్రాంతమని అన్నారు. గుమ్మనూరు జయరాం మంత్రిగా ఉన్నా అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాబోయే ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఆలూరు నియోజకవర్గ ప్రజలు రాబోయే ఎన్నికల్లో తనను ఆదరిస్తే నియోజకవర్గ అభివృద్ది చేసి చూపుతానన్నారు. ఈయన వెంట తెదేపా నాయకులు లక్ష్మన్న,రామచంద్రుడు,వాల్మీకి సంఘం నాయకులు హనుమంతు,పారిశ్రామిక వేత్తలు రాజారావు,ఇంజనీరు యువరాజు,బిసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హరిజనవాడ, పివి నగర్ ప్రాంతాలు జలమయం

**– లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే**



**నంద్యాల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీవర్షాలకు మద్దిలేరు వాగు నుంచి వస్తున్న వరద ఉధృతికి పట్టణంలోని తోతట్టు ప్రాంతాలు జలమయం అయా ్యయి. దీంతో శివారు ప్రాంతాలైన పివినగర , హరిజనవాడ ప్రాంతాల్లో మద్దిలేరువాగు పొంగి ప్రవహించడంతో ఇళ్ళలోకి నీరు వచ్చింది. భీమవరం, యర్రగుంట్ల, పెసరవాయి వంటి ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈప్రాంతాలను మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పరిశీలించారు. ఆప్రాంతంలో నంద్యాల ఆర్డీఓ శ్రీనివాసులు తహాశీల్దార్ శ్రీనివాసులతో కలిసి వారితో చర్చించారు. లోతట్టు ప్రాంతాల్లోకి నీరుచేరే అవకాశం అధికంగా ఉండడంతో హరిజనవాడు, పివినగర్ ప్రాంతాల ప్రజలను మరోచోటికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ శ్రీనివాసులను భూమా కోరారు. ఈప్రాంతంలో మంచినీటి పైపులైన్ తెగిపోయి ప్రజలు తాగునీటికి ఇబ్బందిపడుతున్నారని ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుమేరకు భూమా బ్రహ్మానందరెడ్డి మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డితో మాట్లాడారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆయన కోరారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అధికార యంత్రాంగం సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పిచ్చుక నాగార్జున, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో-బైక్ ఢీ-ముగ్గురికి గాయాలు

**చిప్పగిరి,సెప్టెంబరు 8,ప్రభాతవార్త :** ఆలూరు గుంతకల్ రహదారిపై ఆటో-బైక్ ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని 108అంబులెన్స్ నందు గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందిన వివరాల మేరకు గుంతకల్ నుండి బెల్డోన గ్రామానికి చెందిన ఆటో ప్యాసింజర్లతో వెళ్తుండగా ఎదురుగా ఓ బైక్‌లో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు మద్యం సేవించి బైక్ నడుపుతూ రాంగ్ రూట్‌లో వచ్చి ఆటోను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరు మరియు ఆటోలో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని వారిని ఆసుపత్రికి తరలించినట్లు ఆటోలో ఉన్న భాదితులు తెలిపారు. ఈ విషయం ఎస్ఐ మల్లికార్జునకు తెలుపగా వారు వినాయక నిమజ్జనం విధులకు వెళ్లినట్లు స్టేషన్‌లో ఉన్న కానిస్టేబుల్‌కు తెలిపి కేసు నమోదు చేసి విచారణ జరుపుతామని తెలిపారు. బైక్‌పై వెళుతున్న వారు నాటుసారా కాచేందుకు ఉపయోగించే చెక్క సామాగ్రిని తరలిస్తున్నారని వీరు వెంకటంపల్లి గ్రామానికి చెందిన వారని సమాచారం.

## ముఖ్యమంత్రిగారు మీ జీతాలు పెంచుకున్నారు.. మా కాస్మొటిక్ మెస్‌చార్జీలు ఎప్పుడు పెంచుతారు

**– పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు**




**నంద్యాల హాస్పటల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా పిడిఎస్‌యు అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎస్ఎ ండి రఫీ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజుల అధ్వర్యంలో ఈధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని పాదయాత్రలో ఇచ్చిన హామిలు ఏమయ్యాయంటూ ప్రశ్నించారు. విద్యార్థులు అకలి కేకలతో అలమటిస్తుంటే ఈప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారించడం సరైన పద్ధతికాదన్నారు. అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలైన ఇప్పటి వరకు మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచలేదని అరోపించారు. మీ జీతాలు మాత్రం పెంచుకున్నారంటూ విమర్శించారు. చాలచోట్ల ప్రభుత్వ హాస్టళ్ళకు పెచ్చులు ఊడిపోయి ప్రహారీగోడలు లేక పందులు స్వైరవిహారం చేయడంతో విద్యార్థులు విషజ్వరాల బారీనపడ్డారని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న సంక్షేమ అధికారుల పోస్టులు, కుక్కు, కమాటి, వాచ్‌మెన్ పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్‌చేయాలని కోరారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిస్కరించకపోతే ఉద్యమాలు ఉధృతం చేసి ప్రజాప్రతినిధుల ఇళ్ళను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో దస్తగిరి, నవీన్, కళ్యాణి, నాని, రాజు, సాయి, రాజేష్, మనోహార్, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొదుపుతోనే భవిష్యత్తుకు భద్రత



**గడివేముల సెప్టెంబర్ 08 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల ప్రజలు తాము కష్టపడి సంపాదించిన డబ్బును భవిష్యత్ అవసరాల దృష్ట్యా పొదుపు చేసుకోవాలని ఏపీజీబీ బ్యాంకు శాఖా నిర్వహణాధికారి వర్జిల్ జాన్సన్ వెల్లడించారు. బుధవారం బ్యాంకు ఆధ్వర్యంలో బూజునూరులో ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యత సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖాపరంగా అందిస్తున్న పొదుపు, రుణ పథకాలు, సాంకేతిక సేవలైన ఏటీఎం తదితరాల గురించి కళాజాత బృందం వివరించారు. అనంతరం మేనేజర్ మాట్లాడుతూ...తమ శాఖలో చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్‌లపై అధిక వడ్డీ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సహాయ నిర్వహణాధికారి విష్ణుతేజనాయుడు, వ్యాపార ప్రతినిధి కుమ్మరి మద్దిలేటి, వినియోగదారులు పాల్గొన్నారు.

## బిసిలకు టిడిపి పార్టీ పెద్దపీట



**నందవరం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మాజీ జడ్పీటిసి ఈరన్న గౌడ్‌ను పార్టీ అదిష్టానం నియమించింది. దీంతో గురువారం టిడిపి నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముగతి గ్రామానికి చెందిన ఈరన్నగౌడ్ పార్టీ స్థాపించిన నాటి నుంచి మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే బివి మోహన్‌రెడ్డి అనుచరులుగా ఉంటూ మండలంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. పార్టీ బలోపేతానికి చేసిన సేవలను గుర్తించి అదిష్టానం ఈబాధ్యతలు అప్పగించిందని పేర్కొన్నారు. ఈరన్నగౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలో పదవి ఇచ్చారని పార్టీలో బిసిలను మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎల్ఎల్‌సి డైరెక్టర్ గడ్డం నారాయణరెడ్డి, టిడిపి కో-అప్షన్‌మెంబర్ ఖాసీం వలి, రాయచోటి రామకృష్ణరెడ్డి, కైరవాడి వీరేష్, పెద్ద కొత్తిలి అదిశేషు, సోమన్న, సోమల గూడూరు శ్రీనివాసరెడ్డి, చంద్ర, నాగలదిన్నె డాక్టర్ ఈరన్న, మిట్టా సోమాపురం వీరేష్, వెంకటరాముడు, ముగతి భార్గవ్, బాలరాజు, కొండారెడ్డి తదితర మండల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్‌పై దుండగుల దాడి

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** నంద్యాల మున్సిపల్ కార్యాలయలో పనిచేస్తున్న అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసుపై గుర్తుతెలియని దుండగులు దాడిచేశారు. గురువారం విధి నిర్వహణలో భాగంగా కార్యాలయం వైపువస్తున్న అసిస్టెంట్ కమిషనర్‌ను దుండగులు ముసుకులు వేసుకొని వచ్చి కళ్ళల్లో సాంబారు ప్యాకెట్లు, బురదతో దాడిచేయడమే కాక గొంతుపిసికి హత్యయత్నానికి పాల్పడ్డారు. సంఘటనపై కమిషనర్ టూటౌన్‌పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ హరిప్రసాద్, మల్లికార్జున యాదవ్, సిఐ వాక మురళీమోహన్‌రావులు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ జరిగిన దాడిపై విచారణ చేపట్టారు. ఇటీవల మున్సిపల్ కార్యాలయంలో అవినీతిపై జరిగిన సంఘటనలో నలుగురు సస్పెండ్ అయిన ఉదో ్యగుల పనే అని వ్యక్తం చేస్తున్నారు.

## రేషన్‌బియ్యం పంపిణీ చేయండి

**– 3 రోజుల్లోగా కార్డుదారులకు బియ్యం పంపిణీ చేయిస్తామంటున్న తహాశీల్దార్..**

**వెల్దుర్తి,సెప్టెంబర్8,ప్రభాతవార్త :** మండలంలోని చిన్నకొలుములపల్లి గ్రామంలో రేషన్‌బియ్యంను కార్డుదారులకు పంపిణీ చేయకుండా నిల్వ ఉంచారని మండల బిజెపి అధ్యక్షులు బోయిని కోటియాదవ్ అన్నారు.నిల్వఉంచిన రేషన్ బియ్యాన్ని వెంటనే పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతూ ఆ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలన్నారు.1 నుంచి 5వ తరగతి వరకు పిల్లలు చదువుకునేందుకు పాఠశాలను ఏర్పాటుచేయాలన్నారు.

**– తహాశీల్దార్ వివరణ :** మండలంలోని శ్రీరంగాపురం గ్రామపంచాయతీ చిన్నకొలుములపల్లి గ్రామంలో రేషన్‌బియ్యం నిల్వ ఉండడం,పంపిణీ సమస్యపై ప్రభాతవార్త మండల తహాశీల్దార్‌ను వివరణ కోరగా రేషన్‌బియ్యం పంపిణీ కాని విషయం తమ దృష్టికి వచ్చిందని మండల తహాశీల్దార్ రాజేశ్వరి అన్నారు.ఈ విషయాన్ని తాము జిల్లాఅధికారులకు తెలిపామన్నారు.చిన్నకొలుములపల్లి గ్రామం కొండపై ఉండడంతో సిగ్నల్ రాక ఇదివరకు డీలర్ ఇబ్బందులు పడుతున్నారన్నారు.అయితే అదే కొండపై విద్యుత్ ఉత్పత్తి చేసే గాలిమరల వైర్లు కట్ అయి ఉన్నాయని దీంతో అక్కడ ఈ పాస్‌మిషన్‌కు వచ్చే సిగ్నల్ పూర్తిగా ఆగిపోయందన్నారు.విజయన్‌టెక్ టెక్నికల్ వారితో తాను మాట్లాడనని 2,3 రోజుల్లో సమస్య పరిష్కరిస్తామన్నారు.జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్డుదారుల బియ్యం వారికే పంపిణీ చేస్తామన్నారు.

## స్మశానవాటిక ఏర్పాటుకు ప్రజల మద్దతు సమీకరణ

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్8,ప్రభాతవార్త:** పట్టణంలో వసతులతో కూడిన హిందూ స్మశానవాటిక ఏర్పాటుకై ప్రజల మద్దతు సమీకరిస్తున్నట్లు స్మశానవాటిక పోరాట సమితి సభ్యులు తెలిపారు.ఇందులో భాగంగా గురువారం కొండపేటలోని శ్రీ గరిమిరెడ్డి అచ్చమాంబ మఠాన్ని సందర్శించారు.అక్కడ ఉన్నవారికి కరపత్రాలు అందజేయడమే కాకుండా వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొండపేటలోని పలు వీధుల్లో పర్యటించి ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు.స్మశానవాటిక ఏర్పాటు చేసుకోవడానికి కావాల్సి న సహకారం అందించాలని కమిటీ వారు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కోడూరు రామచంద్రరెడ్డి,బచ్చు శరత్,కిశోర్,కోడూరు కమల్‌తేజారెడ్డి,టీచర్ ఓబుళరెడ్డి,జమ్మి సుబ్బారెడ్డి,మోహన్‌రెడ్డి,రవీంద్రనాథ్‌రెడ్డి,కృష్ణారెడ్డి,కూరాకుల రామసుబ్బారెడ్డి,రామచంద్రారెడ్డి,ఫోటోస్టూడియో మధు,హిందు స్మశానవాటిక పోరాట సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పై జీపీఎస్ రుద్దాలని ప్రయత్నిస్తే వ్యతిరేకిస్తాం

**– ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి**



**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్8,ప్రభాతవార్త:** ఉద్యోగ,ఉపాధ్యాయుల పై పీఆర్సీ మాదిరిగానే జీపీఎస్ రుద్దాలని ప్రయత్నిస్తే వ్యతిరేకిస్తామని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు.గురువారం మండలంలోని పలుకూరు, రామతీర్థం, నందివర్గం, నందవరం, టంగుటూరు, ఇల్లూరుకొత్తపేట, బనగాన పల్లె బాలుర ఉన్నత పాఠశాలలను ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి సందర్శించి ఉపాధ్యాయులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయుల పై ఎలాంటి ప్రయోజనంలేని వేతనసవరణ ఎన్నడులేని విధంగా బలవంతంగా అమలు చేసిందన్నారు.దీని పై ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు, నిరాశ,నిస్పృలతో జరిగిన నష్టాన్ని జీర్ణించుకోలేకపోతున్నార న్నారు. అదే విధంగా ప్రభుత్వం జీపీఎస్‌ను ఉద్యోగ,ఉపాధ్యాయుల పై బలవంతంగా రుద్దాలని ప్రయత్నిస్తే సహించమన్నారు.గతంలో సీపీఎస్ రద్దు చేయమని అడిగినప్పుడు అది మా చేతుల్లో కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉందన్నారు.ఇప్పుడు సీపీఎస్‌కు బదులుగా జీపీఎస్‌ను బలవంతంగా అమలు చేయాలని ప్రయత్నించడం ఎంతవరకు సమంజసమన్నారు.సీపీస్ రద్దు చేసి పాతపెన్షన్ పునరుద్ధరించడం సాధ్యంకాదని అవగాహనలేక హామీ ఇచ్చామన్న విషయం ఉద్యోగ,ఉపాధ్యాయుల్లో ఆందోళన కలిగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవస్వామి,బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దస్తగిరి,ఉపాధ్యాయులు ఓబుళరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసులు, మదనగోపాల్, మధుసూదన్ యాదవ్, సుధాకర్‌రెడ్డి, భాస్కర్, రామచంద్రారెడ్డి, మధుసూదన్‌రెడ్డి,నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దోరు చేరని రేషన్ బియ్యం

– రేషన్ కోసం మూడురోజులుగా పడిగాపులు

– బియ్యం కావాలంటే పనులు వదులుకోవాల్సిందే


రేషన్ బియ్యం కోసం వేచివున్న కార్డుదారులు

**ఆదోని రూరల్,సెప్టెంబరు 8,ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం పేదప్రజలకు రాయితీ కింద బియ్యాన్ని అందచేస్తుంది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టిన తర్వాత ప్రజలకు సమస్యలు ఉండకూడదనే ఉద్దేశ్యంతో గ్రామాల్లో సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజల సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో గ్రామాల్లో 50కుటుంబాలకు ఒక వాలంటరీని నియమించడం జరిగింది. ప్రజలకు ఇంటివద్దకే రేషన్‌బియ్యం అందించాలని ప్రభుత్వం డోర్ డెలివరీ కార్యక్రమాన్ని ఎండియు ఆపరేటర్లతో ట్రక్కు ద్వారా రేషన్ బియ్యం డోర్ డెలివరీ అందచేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. అయితే ఆదోని నియోజకవర్గంలో మాత్రం చాలాచోట్ల డోర్ డెలివరీ రేషన్ బియ్యం అందడం లేదని గ్రామాల్లో ప్రజలు,ప్రజా సంఘాల నాయకుల నుంచి గట్టి ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కుప్పగల్ గ్రామంలో రేషన్ బియ్యం కోసం గ్రామప్రజలు గత మూడురోజులుగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ విషయమై గ్రామస్తులు విలేకర్ల ముందు వాపోయారు. గ్రామంలో డోర్ డెలివరి ఇవ్వకుండ ఒక చోట మాత్రమే వాహనాన్ని నిలబెట్టి బియ్యం పంపిణీ చేస్తున్నారని అది కూడ ఉదయం వేలిముద్రలు వేయించుకుని తర్వాత రేషన్ బియ్యం అందచేస్తున్నారని గ్రామస్తులు వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్షలకులక్షలు ఖర్చులు చేసి ఎండియు ఆపరేటర్లను ఏర్పాటు చేసి వేతనాలు ఇచ్చి ప్రజలకు డోర్ డెలివరి రేషన్ బియ్యం అందచేయాలంటే అలా అందించకుండ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కారుస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదే విషయమై గ్రామ రెవెన్యూ ఆఫీసర్ వామనరావును చరవాణి ద్వారా వివరణ కోరగా గ్రామంలో రోడ్లు ఇరుకుగా ఉన్నాయని అందువల్లే అలా వేస్తున్నారని చెప్పడం చాలా విడ్డూరంగా ఉంది. అలాగే రేషన్ పంపిణీ విషయమై ప్రభాతవార్త సిఎస్‌డిటి వల్లిని వివరణ కోరగా గ్రామంలో విచారించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా నడుచుకుంటే చర్యలు తప్పవని తెలిపారు. ఈ విషయమై విచారణ చేపడతామన్నారు.

## విద్యా ప్రమాణాలు పెంచడమే నాడు నేడు ప్రధాన ఉద్దేశ్యం

**నంద్యాల విద్య, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు మనబడి నాడు నేడు కింద రెండవ దశలో ఐదు అంశాలలో చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తిచేయాలని విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ అన్ని జిల్లాల కలెక్టర్లకు తెలిపారు. గురువారం విజయవాడలోని సమగ్ర శిక్ష రాష్ట్ర కార్యాలయం నుంచి మనబడి నాడు నేడు పనులపై విడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా నాణ్యత ప్రమాణాలు పెంచడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. పాఠశాలల్లో కళాశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల కల్పన అదనపు తరగతి గదుల నిర్మాణం, అంగన్‌వాడీల్లో గదుల నిర్మాణం, మరమ్మత్తులు నిర్ణిత గడువులోగ పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. చేపట్టిన పనులకు సంబంధించి సెంట్రల్ ప్రొక్యూర్ మెంట్ మెటీరియల్ ఇండెంట్ వివరాలు యాప్‌లో అప్లోడ్ చేయాలని అదేశించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి 979 పాఠశాలలు, 20 జూనియర్ కళాశాలల్లో చేపట్టిన


నాడు నేడు పనులపై కలెక్టర్ సమీక్ష సమావేశం

రెండవ దశ నాడు నేడు పనులను నిర్ణిత గడువులోగ పూర్తిచేయడానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. మంజూరైన పనులు వివిధ దశల్లో ప్రగతిలో ఉన్నట్లు వివరించారు. 99 అంగన్‌వాడీ కేంద్రాల్ల అదనపు తరగతి గదులు మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు. జూనియర్ కళాశాలకు ప్రతిపాదించిన నగదు మొత్తాన్ని అయా ఖాతాలకు జమ అయ్యాయని తక్షణమే పనులు ప్రారంబించి నిర్ణిత కాలపరిమితిలోగ పూర్తిచేయాలని విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. ఈవిడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ, నాడు నేడు పనులు సెక్టోరియల్ లలితాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పేదల అశాజ్యోతి డా.బిఆర్ అంబేద్కర్

–ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ


అంబేద్కర్ అశయాలు తెలుపుతున్న బిసి కమిషన్ చైర్మన్ రుద్రగౌడ్

**నందవరం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** పేదల అశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బాబా అంబేద్కర్ అలోచన విధానం నేటి తరానికి అదర్శప్రాయమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ విక్టరీ ప్రసాద్, రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ రుద్రగౌడ్, నందికోట్కూరు మాజీ ఎమ్మెల్యే ఐజయ్యలు అన్నారు. మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో ఏర్పాటు చేసి అంబేద్కర్ విగ్రహాన్ని వారు అవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యం నుంచి వివక్షను ఎదుర్కొంటూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందిచేస్థాయికి ఎదిగిన బాబాసాహేబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించడం తమ అదృష్టంగా బావిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో అస్పృశ్యతను నివారించడం నుంచి మానవ సమాజాన్ని సమైక్యంగా చేయడంతో కీలకపాత్ర పోషించారన్నారు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయనేతగా, సంఘసంస్కర్తగా విభిన్న పాత్రలు పోషించిన మహానాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఆదోని రెవెన్యూ డివిజన్ అధికారి రామకృష్ణరెడ్డి, ఎమ్మిగనూరు రూరల్ సిఐ మంజునాథ్, డిఎల్‌పిఓ నూర్జహాన్, ఎంఆర్‌ఓ రఘువీరా, ఎంపిడిఓ రాణెమ్మ, ఎస్ఐ మహేష్‌కుమార్, పిఆర్ఎఇ జయన్న, విద్యాశాఖాధికారి సుదర్శన్‌రెడ్డి, ఎపిఎం ఈరన్న, ఎపిఓ మాలిక్‌బాష, ఎంఎఓ స్రవంతి, ఆర్‌డబ్ల్యుఎస్ వెంకటరాముడు, ఎంఆర్ఐ జనార్థన్‌స్వామి, వైసీపీ నాయకులు తిప్పన్న, మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్లూరులో బండలాగుడు పోటీలు



**క్రిష్ణగిరి,సెప్టెంబర్9,ప్రభాతవార్త :** మండల పరిదిలోని పుట్లూరు గ్రామంలో మారెమ్మతల్లి తిరునాల ఉత్సవాల సందర్బంగా గురువారం రోజు న్యూ కేటగిరి ఎద్దుల పందెం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గోపవరం జి.కె రెడ్డి బుల్స్ నంద్యాల జిల్లా బీమవరం గ్రామానికి చెందిన ఎద్దులు నిలిచాయి. రెండవ స్థానంలో కర్నూలు జిల్లా గుడూరు మండలం కానాపురం గ్రామానికి చెందిన బోయ వెంకటేశ్వర్లు ఎద్దులు నిలిచాయి. మూడవస్థానంలో నంద్యాల జిల్లా పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన బోరెడ్డి కేశవరెడ్డి ఎద్దులు నిలిచాయి. నాలుగవ స్థానంలో కడప జిల్లా మైదుకూరు టౌన్‌కు చెందిన వెంకటేశు యాదవ్ ఎద్దులు నిలిచాయి. ఐదవస్థానంలో ప్రకాశం జిల్లా కురు చెడు మండలం గ్రామానికి చెందిన కాటం పెద్దిరెడ్డి ఎద్దులు నిలిచాయి. ఎద్దుల యజమానుల రైతులకు రూ40వేలు, 30వేలు, 20వేలు, 15వేలు, 10వేల రూపాయల నగదు బహుమతులు అందజేశారు. ఈ పోటీలను తిలకించడానికి చుట్ట ప్రక్కల గ్రామాల ప్రజలతో పాలు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు హాజరైనారు. వచ్చిన వారికి బోజన సదుపాయాలు కల్పించారు.

## అంగన్‌వాడీ వర్కర్లకు, అయాలకు హాట్ బాక్సులు పంపిణీ - కోఅర్డినేటరు


హాట్ బాక్సులను అందిస్తున్న కోఅర్డినేటరు ఖాదరు భాష

**కోవెలకుంట్ల,సెప్టెంబరు 8,ప్రభాతవార్త :** చైల్డుఫండ్ దత్తత గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ వర్కర్లకు, అలాగే అయాలకు హాట్ బాక్సులు అందించామని సంస్థ కోఅర్డినేటరు ఖాదరుబాష చెప్పారు. కోవెలకుంట్ల మండలంలోని చైల్డుఫండ్ దత్తత గ్రామాలైన వెలగటూరు, అమడాల, బిజినవేముల, గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు, అయాలతో పాటు అశావర్కర్లకు హాట్ బాక్సులను పంపిణీ చేశామన్నారు. ఈసందర్భముగా సంస్థ కోఅర్డినేటరు మాట్లాడుతూ కరోనా సమయంలో వీరు ప్రజలకు ఎన్నో సేవలు అందించారని అందుకు వారి శ్రమకు గుర్తింపుగా ఈ చిన్న గిఫ్టలను చైల్డుఫండ్ అందిస్తున్నదని చెప్పారు. కరోనా కాలంలో చిన్న పిల్లలందరికి 100శాతము వాక్సినేషన్, అలాగే కరోనాపై ప్రజలకు అవగాహణ కల్పించడము జరిగిందని అందుకే వారికి హాట్ బాక్సులను ఇచ్చామని చెప్పారు. ఈకార్యక్రమంలో మహేస్, చెన్నయ్య, మదు, వుశేనిలు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ రామకృష్ణ


బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్8,ప్రభాతవార్త:** బనగానపల్లె మండల తహసీల్దార్‌గా బి.రామకృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నంద్యాల తెలుగుగంగ ప్రాజెక్టులో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బనగానపల్లె మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బందితోపాటు మండలంలోని వీఆర్వోలతో సమావేశం ఏర్పాటుచేసి సమస్యల పరిష్కారానికి వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని మీ పరిధిలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మీ వద్ద పరిష్కారం కాకపోతే పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన వారికి సూచించారు. తహసీల్దార్ రామకృష్ణ ఇదే మండలంలో 2015లో తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించారు.

## ప్రతిఒక్కరు చదువుకోవాలి


మాట్లాడుతున్న ఎంఈవో శ్రీరాములు

**కొత్తపల్లె, సెప్టెంబర్8, ప్రభాతవార్త:** ప్రతిఒక్క పొదుపు మహిళ చదువుకుంటే వారి కుటుంబానికి ఎంతో దోహదపడతారని ఎంఈవో శ్రీరాములు అన్నారు. గురువారం మండల పరిధిలోని నందికుంట గ్రామంలో అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్బంగా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇంటిలో ఇల్లాలు చదువుకుంటే ప్రతిఒక్కరు బాగుపడతారని కావునా మహిళలు ప్రతిఒక్కరు చదువుకునే విధంగా చూడాలని వారు కోరారు. ముఖ్యంగా మహిళలు చదువుకుంటే కుటుంబంలో ప్రతిఒక్కరి పిల్లల బాగోగులు చూసుకునేందుకు దోహదపడుతుందని ఆయన అన్నారు. చదువుకుంటే అన్ని రంగాలలో మహిళలు ముందుకు వెళ్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మేరీ, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, ఎంపిపి కిచ్చెన్నగారి కుసుమలత, నందికుంట సర్పంచ్ నారాయణరెడ్డి, నందికుంట ఎంపిటిసి బాలరాజు, ఉపాధ్యాయులు, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలో ప్రతిభ చూపిన గడివేముల విద్యార్థిని


దండు సుప్రియ

**గడివేముల సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** ఇటీవల వెలువడిన నీట్(నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షా ఫలితాల్లో గడివేములకు చెందిన దండు సుప్రియ 69767 ర్యాంకు సాధించారు. ఈమె 1 నుంచి 10వ తరగతి వరకు స్థానిక రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో చదివారు. వీరి సోదరీమణి కూడా గతంలో జరిగిన నీట్ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించి ప్రస్తుతం వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో చక్కని ప్రతిభ చూపటంపై ప్రధానోపాధ్యాయులు రామేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.

## జగన్ ప్రభుత్వంలో స్వేచ్ఛ కరువు వాణిజ్య, వ్యాపార సంస్థల వారికి


మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి

**కర్నూలు న్యూసిటి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత రాష్ట్రంలో వ్యాపార, వాణిజ్య సంస్థల వారిపై ఒత్తిడిలు అధికమయ్యాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య దర్శి నంద్యాల నాగేంద్రకుమార్ అన్నారు. ముఖ్యంగా టిడిపి పార్టీ సాను భూతిపరులైన వాణిజ్య సంస్థలపై, వ్యాపారస్థులపైన ప్రభుత్వ దాడులు అధికమయ్యాయని అరోపించారు. ఇటీవల గుంటూరు జిల్లా క్రోసూరు అను మల పూర్ణచంద్రరావుకు సంబంధించిన వ్యాపారసంస్థల వల్ల ట్రాఫిక్ ఇబ్బం దులు ఎదురౌతున్నాయని వారిపై తప్పుడు అరోపణలతో కేసులు పెట్టడం, తాళా లు వేయడం చాల దారుణమైన విషయం అన్నారు. ఎన్నో వ్యయప్రయాసాలకు లోనై వ్యాపారాలు కొనసాగిస్తుంటే వారిపై వివిధ రకాలుగా చిత్రహింసలకు గురిచేస్తున్నారన్నారు. ఒకపక్క పన్నుల భారం చెత్తపన్నుల వంటి వాటిని ప్రభుత్వం వ్యాపారుల పాలిట గుదిబండగా మారిందన్నారు. వ్యాపార సంస్థల వారిపై కక్షసాధింపు చర్యలు మానుకొని వారి వ్యాపారాలు సజావుగా కొనసాగించుకునేందుకు అవకాశం కల్పించాలని ఈసందర్బంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగుల జాతీయ సమావేశాన్ని జయప్రదం చేయండి

:- ఎంఈఎఫ్ కర్నూలు ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు శ్రీరాములు మాదిగ



**తుగ్గలి,సెప్టెంబరు 8,ప్రభాతవార్త :** ఈ నెల 11వ తేదీన విజయవాడలో జరిగే మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎంఈఎఫ్ ఉమ్మడి కర్నూలు జిల్లాల అధ్యక్షుడు కె శ్రీరాములు మాదిగ కోరారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఎంఈఎఫ్ జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షులు బిక్షాలుతో పాటు ఆయా రాష్ట్రాలకు చెందిన జాతీయ, రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు పాల్గొనడం జరుగుతుందన్నారు. దీంతో జిల్లాలోని ప్రతి మాదిగ ఉద్యోగులందరు తప్పకుండ ఈ సమావేశానికి హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలి


ధర్నా నిర్వహించిన నాయకులు

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 08 ప్రభాతవార్త :** అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమెదు చేసి చర్యలు తీసుకోవాలని బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నరసన్న డిమాండ్ చేశారు. గురువారం నారాయణ కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా కేవలం ఎమ్మిగనూరులో నారాయణ కళాశాలలో ధనార్జనే ధ్యేయంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం గాను రూ.45వేల నుండి 50 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ జీవోల ప్రకారం కేవలం రూ.15000 మాత్రమే వసూలు చేయాల్సి ఉండగా ఈ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నారాయణ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉదృత్తం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు విద్యార్థి సంఘం తాలుక అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, వెంకటేశులు, రంజాన్ బాష, మహేష్, రామకోటి తదితర నాయకులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభల పోస్టర్లు విడుదల

**ఆస్పరి,సెప్టెంబరు 8,ప్రభాతవార్త :** ఈనెల 17,18,19వ తేదీల్లో కర్నూలులో జరిగే డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మాజీ డివైఎఫ్ నాయకులు, విజేత స్కూల్ కరస్పాండెంట్స్ కె మల్లేష్, పి హనుమంతు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మహీంద్రా, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి, మాజీ డివైఎఫ్ఐ మండల నాయకులు రంగస్వామి, రామాంజినేయులు, ఈరన్నలు ఒక ప్రకటనలో కోరారు. గురువారం విజేత స్కూల్‌లో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అందరికి విద్య, ఉపాధి కోసం దేశ స్వాతంత్ర్య ఉద్యమ లక్ష్యాల సాధనకు కుల, మత ప్రాంతాలకు అతీతంగా లింగవివక్షతలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నదని 1980లో పంజాబ్ రాష్ట్రంలోని లుథియానలో ఏర్పడిన డివైఎఫ్ఐ యువత అభ్యున్నతికి దేశ సమైక్యత, సమగ్రతల కోసం పోరాడుతుందన్నారు. మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ పోరాడిన ఘనమైన చరిత్ర కలిగిన సంఘం డివైఎఫ్ఐ అన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. మహాసభల జయప్రదానికి ఆస్పరి మండలంలో ఉన్న యువకులు సహకరించాలని కోరారు.

## 12న పశువుల క్రయవిక్రయాలు జరగవు

**పత్తికొండ,సెప్టెంబరు 8,ప్రభాతవార్త :** ఈ నెల 12వ తేదీన పశువుల క్రయవిక్రయాలు జరగవని కావున రైతులు, వ్యాపారులు గమనించి మార్కెట్‌యార్డుకు పశువులను తీసుకురాకూడదని వ్యవసాయ మార్కెట్ పర్సనల్ ఇంచార్జ్ ఏ నారాయణమూర్తి, కార్యదర్శి కార్‌లెస్‌లు గురువారం తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ఉత్తర్వుల మేరకు ఎద్దులు, ఎనుములు, ఆవుల వలన లుంపియో స్కిన్ డేస్ ఇస్ అనగా చర్మవ్యాధి వ్యాపించే ప్రమాదం ఉందని తెలియజేయుచున్నారని అందువలో 12న సోమవారం పశువుల క్రయవిక్రయాలు జరపబడవని కావున రైతులు, వ్యాపారులు గమనించి ఎనుములు, ఆవులు, ఎద్దులు తీసుకురాకూడదన్నారు. యార్డు నందు గొర్రెలు, మేకలు, పొట్టేలు మాత్రమే క్రయవిక్రయాలు జరుపబడునని వారు తెలిపారు.

## సచివాలయ ఉద్యోగిపై దాడి చేసిన రషీద్‌పై కేసు నమోదు చేయాలి


సీఐ విక్రమసింహాకు వినతి పత్రం అందజేస్తున్న సచివాలయం ఉద్యోగి

**ఆదోనిటౌన్, సెప్టెంబర్08, ప్రభాతవార్త ;** 39వ వార్డు సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న లక్ష్మినారాయణపై 39వ వార్డు వైఎస్సార్సీపీ కౌన్సిలర్ ఫయాజ్ అన్న రషీద్ దాడి చేశారని, వెంటనే ఆయనపై కేసు నమోదు చేసి శిక్షించాలని సచివాలయం ఉద్యోగ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సచివాలయ ఉద్యోగి లక్ష్మినారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ సీఐ విక్రమసింహ్ కేసు నమోదుపై వివరాలు వెల్లడించారు. బుధవారం వైస్సార్ చేయూత పథకం కోసం రషీద్ ఇంటికి సర్వేకు సచివాలయం సిబ్బంది వెల్లారని తెలిపారు. రషీద్ అమ్మను ఇంటి మిద్దె పై నుంచి కిందకు పిలిచినందుకు రషీద్ లక్ష్మినారాయణపై కోప పడినట్లు తెలిపారు. దీంతో వెంటనే సచివాలయంకి వెళ్లి లక్ష్మినారాయణపై దాడి చేసినట్లు తెలియజేశారు. మా అమ్మను కిందకు పిలిపివస్తావా అంటూ తనపై రషీద్ దాడి చేశారని బాధితుడు లక్ష్మినారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

**– మున్సిపల్ కార్యాలయం ముందు సచివాలయ సిబ్బంది నిరసన :** అంతకముందు సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మినారాయణపై దాడి చేసి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ సచివాలయం ఉద్యోగులు, సిబ్బంది, మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అక్కడి నుంచి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు ర్యాలీగా వెళ్లి సీఐకు వినతి పత్రం అందజేశారు.

## కురువ వధూవరుల వివాహ పరిచయ వేదిక


మాట్లాడుతున్న కర్నూలు జిల్లా కురువ సంఘం అసోసియేట్ అధ్యక్షుడు గుడిసె శివన్న

**ఆదోనిలీగల్, సెప్టెంబర్08, ప్రభాతవార్త ;** నిత్య జీవితంలో ఎప్పుడూ బిజీగా ఉండే తరుణంలో పెళ్లీడుకొచ్చిన పిల్లలకు వివాహం చేసే సందర్భంలో మంచి సంబంధాల కోసం కురువ వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు జిల్లా కురువ సంఘం అసోసియేట్ అధ్యక్షుడు గుడిసె శివన్న కోరారు. తమ పిల్లలకు వివాహ సంబంధాల కోసం ఎదురు చూస్తున్నవారు ఈనెల 11వ తేదీన ఆదివారం కర్నూలు జిల్లా పరిషత్ ఆవరణలో ఎంపీపీ హాల్‌లో వివాహ పరిచయ వేదిక కార్యక్రమం కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావునా అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అబ్బాయి, అమ్మాయిల తల్లిదండ్రులు పూర్తి వివరాలు ఫోటోలు తప్పకుండా తీసుకుని రావాలన్నారు. ఈ సమావేశంలో బూదూరు లక్ష్మన్న, ఎంపీపీ అమరేష్, కుంటనహాల్ శివ, వెంకటేష్, అయ్యాళప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్‌లను నిషేధిద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం


ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంత, కమిషనర్ రఘునాథ్‌రెడ్డి

**ఆదోనిటౌన్, సెప్టెంబర్08, ప్రభాతవార్త ;** ప్రతిఒక్కరు పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్లాస్టిక్ కవర్‌లను నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంత, కమిషనర్ రఘునాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం అనే కార్యక్రమంతో ప్రతిఒక్కరికి అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్ పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం జూలై 1వ తేదీ నుంచి రెండు నెలల వరకు ప్రతిఒక్కరికి అవగాహన కల్పిస్తూ దుకాణాలు, హోటళ్లలో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్లాస్టిక్‌ను నిషేధించేందుకు ప్రజలు సహాయ, సహకారాలు ఎంతో అవసరమని చెప్పారు. ఈ మేరకు ప్రతిఒక్కరికి ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించేందుకు ప్రధాన రహదారుల్లో ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. ప్లాస్టిక్‌ను నిషేధించడం వల్ల పర్యావరణం కలుషితంగాకుండా ఉంటుందన్నారు. శానిటేషన్‌కు ఇబ్బంది లేకుండా కాపాడగలిని వారవుతామన్నారు. పశువులు అనారోగ్యానికి గురికాకుండా, మానవులు కూడా ఆరోగ్యంగా ఉండేందుకు బాధ్యతతో సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, సంబంధిత మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నకొలుములపల్లి ప్రజలకు రేషన్‌బియ్యం పంపిణీ చేయండి

### 3 రోజుల్లోగా కార్డుదారులకు బియ్యం పంపిణీ చేయిస్తామంటున్న తహశీల్దార్

**వెల్దుర్తి, సెప్టెంబర్8, ప్రభాతవార్త :** మండలంలోని చిన్నకొలుములపల్లి గ్రామంలో రేషన్‌బియ్యంను కార్డుదారులకు పంపిణీ చేయకుండా నిల్వ ఉంచారని మండల బిజెపి అధ్యక్షులు బోయిని కోటియాదవ్ అన్నారు. నిల్వఉంచిన రేషన్ బియ్యాన్ని వెంటనే పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఆయన గురువారం మాట్లాడుతూ ఆ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలన్నారు. 1 నుంచి 5వ తరగతి వరకు పిల్లలు చదువుకునేందుకు పాఠశాలను ఏర్పాటుచేయాలన్నారు.

**–తహశీల్దార్ వివరణ :** మండలంలోని శ్రీరంగాపురం గ్రామపంచాయతీ చిన్నకొలుములపల్లి గ్రామంలో రేషన్‌బియ్యం నిల్వ ఉండడం, పంపిణీ సమస్యపై ప్రభాతవార్త మండల తహశీల్దార్‌ను వివరణ కోరగా రేషన్‌బియ్యం పంపిణీ కాని విషయం తమ దృష్టికి వచ్చిందని మండల తహశీల్దార్ రాజేశ్వరి అన్నారు. ఈ విషయాన్ని తాము జిల్లాఅధికారులకు తెలిపామన్నారు. చిన్నకొలుములపల్లి గ్రామం కొండపై ఉండడంతో సిగ్నల్ రాక ఇదివరకు డీలర్ ఇబ్బందులు పడుతున్నారన్నారు. అయితే అదే కొండపై విద్యుత్ ఉత్పత్తి చేసే గాలిమరల వైర్లు కట్ అయి ఉన్నాయని దీంతో అక్కడ ఈ పాస్‌మిషన్‌కు వచ్చే సిగ్నల్ పూర్తిగా ఆగిపోయందన్నారు. విజయన్‌టెక్ టెక్నికల్ వారితో తాను మాట్లాడనని 2,3 రోజుల్లో సమస్య పరిష్కరిస్తామన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రేషన్‌బియ్యం కార్డుదారులకు పంపిణీ చేస్తామన్నారు.

## గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : నూతన ఎంపిపి శ్రీరాములు


శ్రీరాములు, ఎంపిపి

**ఆలూరు,సెప్టెంబరు 8,ప్రభాతవార్త :** ఆలూరు మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆలూరు నూతన ఎంపిపి శ్రీరాములు అన్నారు. ఈ సందర్బంగా గురువారం ఆయన ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ఎంపిపిగా భాద్యతలు చేపట్టారు. గతంలో ఎంపిపిగా ఉన్న బూర్ల సుభాషిణి గుండెపోటుతో గత నెల 30న మృతిచెందిన విషయం అందరికి తెలిసిందే. దీంతో ఆమె స్థానంలో వైస్ ఎంపిపిగా ఉన్న శ్రీరాములు ఎంపిపిగా భాద్యతలు చేపట్టినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

## భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ అవగాహన సదస్సు


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**పగిడ్యాల,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రతి బుధవారం ఫిజియోథెరఫీ నిర్వహించడం జరుగుతుందని ఐఈఆర్‌టిసి రామక్రిష్ణ తెలిపారు. గురువారం భవిత కేంద్రంలో పిల్లల తల్లిదండ్రులకు ఫిజియో థెరఫీపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సంధర్బంగా యం.పి.పి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌బాబు మాట్లాడుతు సి.ఢబ్ల్యూఎస్ఎన్ పిల్లల తల్లిదండ్రులు భవిత కేంద్రంలోని సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జి.అరుణకుమారి పాల్గొన్నారు.

## నీట్ ఫలితాల్లో సత్తాచాటిన ఉదయ్‌కిరణ్


ఉదయ్‌కిరణ్

**దేవనకొండ,సెప్టెంబరు 8,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కుంకనూరు గ్రామానికి చెందిన గొల్ల లక్ష్మన్న కుమారుడు ఉదయ్‌కిరణ్ గురువారం విడుదలైన నీట్ ఫలితాల్లో సత్తాచాటాడు. 720మార్కులకు గాను 546మార్కులు సాధించి ఆల్‌ఇండియాలో 51వేల ర్యాంకు సాధించి ఎంబిబిఎస్ సీటుకు అర్హత సంపాదించాడు. సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆ విద్యార్థి పట్టుదలతో చదివి ఈ ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. 2016–17విద్యాసంవత్సరంలో కర్నూలు మాంటిస్సోరి స్కూల్‌లో పదవ తరగతి చదివి 9.8గ్రేడ్, విజయవాడ శ్రీ చైతన్య కాలేజీలో 2018–20విద్యాసంవత్సరం ఇంటర్ బైపిసిలో 9.95గ్రేడ్ మార్కులు సాధించాడు. నీట్ ఫలితాల్లో 546మార్కులు సాధించి ఎంబిబిఎస్ సీటుకు అర్హత పొందాడు.

## ప్రభుత్వ బాలికల హాస్టల్‌ను తనిఖీ చేసిన జడ్జీ



హాస్టల్‌ను పరిశీలిస్తున్న జడ్జీ

**నందికొట్కూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహాన్ని గురువారం సీనియర్ సివిల్ జడ్జీ పి.రాజారామ్ తనిఖీ చేసి విద్యార్థులకు సదుపాయాలు, ఆహారం సరిగా లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే ఏర్పాట్లు సరిచేసి నివేదిక ఇవ్వాలన్నారు. అనంతరం ఆయన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి అందరు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని, అమ్మాయిలు అప్రమత్తంగా ఉండి బాగా చదువుకోవాలని సలహాలు సూచనలు చేసి వారిచే ఆత్మహత్య వ్యతిరేక ప్రతిజ్ఞ తల్లిదండ్రులపైన, గురువులపైన, పెద్దలపైనా నమ్మకంతో మేము జీవితంలో చదువులో, ఆర్థికంగా వెనుకబడి ఇబ్బంది పడుతున్నామని మనోధైర్యం కోల్పోయి ఎలాంటి ఆత్మహత్యలు చేసుకోమని వారిచే ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో న్యాయవాదులు వెంకటరమణ, చిన్నస్వామిరెడ్డి, రాజశేఖర్‌రావు, పారా లీగల్ వాలెంటీర్లు బొల్లెద్దుల చిన్నరాజు, సిరిగిరి అనిల్, కోర్టు సిబ్బంది, సోషల్ వర్కర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## మిద్దె గోడ కూలీ యువకుడు మృతి



మృతి చెందిన యువకుడు(ఫైల్ పోటో)

**వెలుగోడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మండల పరిది లోని గుంతకందాల గ్రామంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి మట్టిమిద్దె గోడ కూలీ సురేంద్ర(25) అనే యువకుడు మృతి చెందాడు. రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని రేగడ గూడూరు, వేల్పనూరు, గుంతకందాల గ్రామాలలో నివాస గృహాలన్ని జలమయం అయ్యాయి.దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.ఆసమయంలో ఇంట్లో నిదిరస్తున్న సురేంద్రపై గోడ కూలడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడు సురేంద్ర జొన్నకోత మిషన్ ఆపరేటర్‌గా పని చేస్తు జీవనం చేసేవాడని అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్తానికులు కోరారు.

## కుండపోతతో కుందూకు పోటెత్తిన వరద

**గడివేముల సెప్టెంబర్ 08 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు కుందూ నదికి భారీగా వరద పోటెత్తింది. బుధవారం రాత్రి, గురువారం వాన దంచి కొట్టడంతో పలుచోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా గడిగరేవులలోని రెండు వంతెనల పైకి నీరు పొంగి ప్రవహించటంతో వ్యవసాయ కూలీలు, నంద్యాలకు పనులపై వెళ్లే వారు విరమించుకోక తప్పలేదు. దీంతో పాటు తలముడిపి వంతెన సైతం మునిగి పోవటంతో రాకపోకలు స్తంభించాయి. భారీగా కురిసిన వర్షానికి బూజునూరు, పెసరవాయి, బిలకలగూడూరు తదితర గ్రామాల్లో సోయాబీన్, మిరప, వరి పంటలు నీట మునిగాయి.

## భాదిత కుటుంబానికి అండగా ఉంటాం

:- తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ



భాదిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కోట్ల సుజాతమ్మ

**ఆలూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** మిద్దెకూలిన భాదిత కుటుంబానికి అండగా ఉంటామని ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. గురువారం పట్టణంలోని ఇందిరానగర్‌లో తెల్లవారుజామున 4గంటలకు ఇంటి మిద్దెకూలి పెద్దింటి చంద్ర(14వ వార్డుమెంబరు)చెల్లెలు మరణించడంతో ఆమె భౌతికకాయాన్ని సందర్శించి అలాగే వారి కుటుంబాన్ని ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ పరామర్శించారు. అనంతర ఆమె మాట్లాడుతూ భాదిత కుటుంబానికి తెదేపా పార్టీ తరుపున అండదండగా ఉంటామని అన్ని రకాల సహాయ,సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండలంలో వివిధ హోదాలలో ఉన్న తెదేపా నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తెలుగు యువత నాయకులు,తెదేపా అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉరివేసుకోని వివాహిత మృతి

**గోనెగండ్ల సెప్టెంబర్ 08 ప్రభాతవార్తః** కట్టికి రెప్పలా చూసుకోవాల్సిన కట్టుకున్నభర్త, కన్నకూతురులా చూసకోవాల్సిన అత్త మామలే ప్రతి రోజు వేదింపులకు గురిచేస్తుంటే బాద భరించలేక జీవిత భారంతో బుధవారం రాత్రి వడ్డే రాజేశ్వరి(22) ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకోన్న సంఘటన గోనెగండ్ల మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ తిమ్మరెడ్డి తెలిపిన వివరాలు మేరకు గత మూడు సంవత్సరాల క్రితం ఎమ్మిగనూరుకు చెందిన వడ్డే రాజేశ్వరి హెచ్ కైరవాడికి చెందిన వడ్డే సత్యన్నతో వివాహం చేశారు, వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు, అయితే గత అరు మాసాల నుండి రాజేశ్వరిపై అనుమానంతో భర్త సత్యన్న వేదిందిచేవాడని దీంతో అత్త మామలు కూడా వేదిస్తు ఉండడముతో మనస్తాపానికి గురై రాజేశ్వరి ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకోని మృతి చెందింది, విషయం తెలుసుకోన్న పోలి సులు సంఘటన స్థలనికి చేరుకోని రాజేశ్వరి కుటుంబ సభ్యులు ఫిర్యదు మేరకు కేసున మోదు చేసుకోని మృతి చెందిన రాజేశ్వరిని ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.



వడ్డే రాజేశ్వరి (ఫైల్‌ఫోటో)

## ఆర్థర్ ఆదేశాలతో గురుకులానికి కదిలిన అధికార యంత్రాంగం

### పారిశుధ్యం పనులు ముమ్మరం - విద్యార్థులతో సహపంక్తి భోజనం

**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని అంబేద్కర్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై సమాచారం అందుకున్న ఎమ్మెల్యే ఆర్థర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేయడంతో అధికార యాంత్రాంగంలో కదిలిక మొదలైంది. గురుకుల సమస్యలపై విచారణ జరిపించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో శుక్రవారం డిసిఓ శ్రీదేవి ఆఘమేఘలా ఉదయం గురుకులానికి చేరుకుని విచారణ చేపట్టారు. గురుకుల ఆవణను పరిశీలించిన ఆమె విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వండిపెడుతున్నారా లేదా అని, ఉపాధ్యాయులు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. పారిశుధ్య కార్మికులతో వంట గది, డైనింగ్ హాల్ చూట్టూ దుర్గంధం వెదజల్లుతున్న మురికి కాల్వలను శుభ్రం చేయించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడిఓ మంజులా వాణి, ఈఓపిఆర్‌డి మణిమంజరిలు జెసిబితో హాస్టల్ పరిసరాలను శుభ్రం చేయించారు. డైనింగ్ హాల్‌కు వెళ్ళేదారికి అడ్డంగా వున్న చెట్లను పారిశుధ్య కార్మికులతో తొలగించారు. ఈ పనులు డిసిఓ, ఎంపిడిఓ, ఈఓఆర్‌డిల పర్యవేక్షణలో నిర్వహించారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ గంగాధర్ ఆధ్వర్యంలో పాఠశాలలో మరోమారు వైద్యశిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.. ఒక్క వైరల్ ఫీవర్ కేసు కూడా నమోదు కాలేదు. గురుకుల పాఠశాలకు వచ్చిన అధికారులు అందరూ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా డిసిఓ మాట్లాడుతూ సాంఘీక సంక్షేమ శాఖ సెక్రటరీతో మాట్లాడి పాఠశాల



పారిశుధ్యం పనులను పర్యవేక్షిస్తున్న డిసిఓ శ్రీదేవి

నిర్వాహణకు నిధులు మంజూరు చేయిస్తామని కలెక్టర్ చెప్పారన్నారు. నిధులు మంజూరైన వెంటనే మరుగుదొడ్లు మర్మత్తు పనులను సత్వరం చేయించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పారుశుధ్యం కాంట్రాక్టర్‌ను రెన్యూవల్ చేయకపోవడం వల్ల పాఠశాలలో సమస్యలు నెలకొన్నాయన్నారు. సీజినల్ వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలని గురకుల పాఠశాల ప్రిన్సిపల్ రాజును ఆదేశించారు. ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన గురుకుల విద్యాలయంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ హనుంతరావు, ఎంపిడిఓ మంజులా వాణి, ఈఓపిఆర్‌డి మణిమంజరి, కార్యదర్శి సామేల్, ఆరోగ్య కార్యకర్త విక్టోరియా తదితరులు పాల్గొన్నారు.

## రూ. 5 కోట్లతో నూతన యంత్రపరికరాల ప్రారంభం

### - అట్టహాసంగా ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**నంద్యాల రూరల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్తః** నంద్యాల మండలం పొన్నాపురంలో విజయాపాలడైరీ కర్మాగారంలో రూ.5.40 కోట్లతో నూతన యంత్ర పరికరాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ప్రభుత్వ విఫ్ గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, విజయాడైరీ చైర్మన్ ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి, ఎండి పరమేశ్వర్‌రెడ్డిలు గురువారం ప్రారంభించారు. నంద్యాల జిల్లా విజయడైరీ పాలకార్మాగారంలో నూతన యంత్ర పరికరాలు ఏర్పాటు చేయడం చాలసంతోషకరంగా ఉందని వారు పేర్కొన్నారు. నూతన యంత్రాలైన టెంపరేచర్ ఏర్పాటు చేయడానికి నూతన మిషనరీ, బట్టర్ డిప్రేజ్, బాల్క్‌కూలర్, మినరల్‌వాటర్ ప్లాంట్, పాలకొవ్వ తయారుచేయు యంత్రం తదితర నూతన యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి వున్న పాతయంత్రాలను తొలగించి కొత్త యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విజయడైరీ ద్వారా నాణ్యమైన పాలు, పదార్థలను తదితర వాటిని తయారుచేయడం జరుగుతుందన్నారు. విజయడైరీలో నూతన యంత్రాలను ప్రారంభించడం శుభపరిణామమన్నారు. అలాగే పాల ఉత ్పత్తిదారులకు, కార్మికులకు బోనస్ పంపిణి చేయడం కూడ జరిగిందన్నారు.



సమావేశంలో ఎంపీ పోచా, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

నాణ్యతకు విజయాడైరీ ఎంతో శ్రేష్టమైందన్నారు. డైరీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న మొదటి సంవత్సరం నుంచే డైరీని అన్నివిధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు చైర్మన్ ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పాడి రైతులకు డైరీ ద్వారా అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిడి రాజేష్, డైరెక్టర్లు పిపి మధుసూదన్‌రెడ్డి, విజయసింహారెడ్డి, తదితర డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి అభ్యర్థి విజయానికి ప్రతి ఒకరు కృషిచేయాలి



ఎంఎల్‌సి అభ్యర్థిని పరిచయం చేస్తున్న తిక్కారెడ్డి

**మంత్రాలయం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రాబోయే రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో ఎంఎల్‌సి అభ్యర్థిగా టిడిపి పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజయానికి ప్రతి ఒకరూ కృషి చేయాలని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోనిహెచ్‌ఆర్‌బి కళ్యాణ మండపంలో ఎంఎల్‌సి అభ్యర్థి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ గతంలో గెలిచిన ఎంఎల్‌సిలు చేసిందేమీ లేదని యువతకు న్యాయం జరగాలంటే టిడిపి పార్టీతోనే సాధ్యమవుతుందని చెప్పారు. ఎంఎల్‌సి అభ్యర్థి విజయంలో మంత్రాలయం నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని సూచించారు. నన్ను ఎంఎల్‌సిగా గెలిపిస్తే శాసన మండలిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తానని అభ్యర్థి రామగోపాల్‌రెడ్డి సెలవిచ్చారు. అనంతరం తిక్కారెడ్డి ఎంఎల్‌సి అభ్యర్థిని అందరికీ పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, రైతు అధికార ప్రతినిధినరవ రమాకాంత్‌రెడ్డి, అడవప్పగౌడ్, బాబురావు, రామకృష్ణ, సురేష్ నాయుడు, దివాకర్‌రెడ్డి, ఉలిగయ్య, పన్నగ వెంకటేష్, బసలదొడ్డి ఈరన్న, జ్ఞానేష్, చెన్న బసప్ప, ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, చావడి వెంకటేష్, గోపాల్‌రెడ్డి, పైబావి కృష్ణమోహన్‌రెడ్డి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవరత్నాల పథకాలన్ని అర్హులైన వారందరికి పారదర్శకంగా అందాలి

### – ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ



జిల్లా కలెక్టర్‌తో పాటు జేసి, డిఆర్వోలు విడియోకాన్ఫరెన్స్

**నంద్యాల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్తః** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలుచేస్తున్న నవరత్నాల పథకాలన్ని అర్హులైన వారందరికి పారదర్శకంగా అందేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ అదేశించారు. గురవారం వెలగపూడిలోని సచివాలయం నుంచి ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మతో పాటు ఇతర ఉన్నతాధికారులతో విడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. జూమ్ విడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్, జేసి నారపురెడ్డి మౌర్య, డిఆర్వో పుల్లయ్య ఇతర అధికారలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ విద్య వైద్య ఆరోగ్యం, నీటి పారుదల, పరిశ్రమలు, మానవ వనరుల అభివృద్ధి, పేదరిక నిర్మూలన, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాల్లో సమగ్రమైన అభివృద్ధి సాధించాలని సూచించారు. వైయస్ అరోగ్యశ్రీ, ఇంటిపట్టాలు, బియ్యంకార్డు, వైయస్‌ఆర్ పెన్షన్ కానుక, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్, వన్‌బి, అడంగల్ వాటి ప్రగతిని సాధించాలని అధికారులను అదేశించారు. గ్రామవార్డు సచివాలయాలు తనిఖీచేస్తు ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో వెళ్లినప్పుడు ప్రజలతో మాట్లాడి వాటి పనితీరును, వాటి వ్యవస్థ పటిష్టత కోసం కృషిచేయాలన్నారు. కాన ఫ్రరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టాప్‌ఫోర్, టాప్‌టెన్ ప్రయార్టీ సర్వీస్, ప్రజల నుంచి వచ్చి గ్రీవెన్స్‌కు సంబంధించి బియాడ్ ఎస్‌ఎల్‌ఎలోకి పోకుండా నాణ్యతతో గడువులోగ అర్జీలను పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ అదేశించారు. జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణాలు, నాడు నేడు పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ అదేశించారు.

## అన్నివర్గాల ప్రజలకు సంక్షేమపథకాలు అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

### –గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి అడుగడుగునా ఆదరణ...



మాట్లాడుతున్న ఎమ్మెల్యేతో మండల కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, సర్పంచ్, జడ్పీటిసి

**వెల్దుర్తి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమపథకాలు అందించడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 14వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం మండల వైకాపా కనీ ్వనర్ బొమ్మ నరవిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే శ్రీదేవికి అడుగడుగునా ఆదరణ లభించింది. ఆమె వార్డులోని ప్రతి గడపకు తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రజాసంక్షేమపథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. సంక్షేమపథకాలను ప్రజలకు ఆమె వివరించారు. గడపగడపలో ఎమ్మెల్యే శ్రీదేవికి మహిళలు పూలమాలలతో ముంచెత్తారు. తమ తోబుట్టువు తమ ఇంటికి వచ్చినట్లుగా వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కష్టకాలంలో చెప్పినవి, చెప్పనివి పథకాలను ప్రజలకు అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. మరలా ఇలాంటి రోజులు రావాలంటే జగనన్న సారథ్యంలో వైకాపాకు పట్టం కట్టాలని ప్రజలను ఆమె కోరారు. తెదేపా నాయకుల మోసపూరిత మాటలు నమ్మవద్దన్నారు. ఈ కార ్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, బ్రహ్మగుండం చైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఇఓఆర్డీ నరసింహులు, సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, జడ్పీటిసి సభ్యులు దాదిపోగు సుంకన్న, వైకాపా నాయకులు వెంకటనాయుడు, అనిల్‌రెడ్డి, జి.యస్. ఆరిఫ్, కోదండరాముడు, పెద న్న, రాజు, దేవరాజ్, గుంటుపల్లి జనార్ధన్‌రెడ్డి, సూదేపల్లి వెంకటేశ్వరరెడ్డి, పుల్లగు మ్మి వెంకటేశ్వరరెడ్డి, పిఎస్ రాము, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న రాజ్యం తెచ్చిన జగనన్న

### - ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

### - నవరత్నాలతో అర్హులకే అందుతున్న సంక్షేమ ఫలాలు



సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే

**ఆదోనిలీగల్, సెప్టెంబర్08, ప్రభాతవార్త ;** ప్రజలు మెచ్చిన రాజన్న రాజ్యాన్ని జగనన్న తీసుకొచ్చారని, నవరత్నాలతో అర్హుల s సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఎస్కేడీ కాలనీలోని నాలుగో రోడ్డులో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతున్న విధి విధానాలపై వివరించారు. అర్హులై ఉండి పథకాలు రాని వారు ఉంటే తనదృష్టికి తీసుకురావాలన్నారు. అర్హులందరికీ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధి పనులు కేవలం మా ప్రభుత్వం వచ్చిన మూడు సంవత్సరాల్లోనే పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాడన్నారు. రైతు భరోసా, పింఛన్‌ల పెంపు, కులవృత్తుల వారికి ఆర్థిక సాయం, కార్మికులకు చేయూతనందించాడన్నారు. గత టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే నీటి ప్రాజెక్టులు పూర్తి కావడం జరిగిందన్నారు. రైతులకు సాగునీటిని అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఆదోని పట్టణ అధ్యక్షుడు బి.దేవా, కార్పొరేషన్ చైర్మన్ డా.మధుసూదన్, మురళీరెడ్డి, డైరెక్టర్ మంజుల, రేణుక, కౌన్సిలర్లు లక్ష్మిదేవి, రాజేశ్వర్‌రెడ్డి, గడ్డం చంద్ర, ఆర్టీసీ రహీం, ఎరుకల రామక్రిష్ణ, రైల్వే ఈరన్న, ఫయాజ్, గోపాల్‌రెడ్డి, రామేశ్వర్ యాదవ్, శ్రీలక్ష్మి, శ్రీదేవి, మునీర్, బలాజీ, తిమ్మరాజు, నల్లారెడ్డి, నాగరాజు, తాయన్న, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదుగురిపై పిడియాక్టు - అరెస్టు రిమాండ్

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణ ప్రాంతంలో నిరంతరం గుండా, బూట్ లెగ్గర్ కార్యకలాపాలకు, ఇతర క్రిమినల్ నేరాలకు పాల్పడుతున్నారని ఒంటరిగా తిరుగుతున్న ప్రజలకు ప్రమాదకరంగా మారుతున్నారని ఐదుగురిపై పిడియాక్టు కింద కేసునమోదుచేసి అరెస్టుచేసినట్లు జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి తెలిపారు. పెద్ద మాతంగి బ్రహ్మయ్య అలియాస్ బ్రహ్మయ్య అలియాస్ గుమ్మగాడు అనే వ్యక్తి పట్టణంలోని హరిజన పేటకు చెందిన వ్యక్తి ఇతనిపై 27 కేసులు నమోదు అయ్యాయి. పల్లపు వడ్డె సుబ్బరాయుడు అలియాస్ పి సుబ్బరాయుడు వయసు 24సంవత్సరాలు పట్టణంలోని విసి కాలనీకి చెందిన వ్యక్తి ఇతనిపై 16 కేసులు నమోదు అయ్యాయి. రాగినేని సంజీవకుమార్ అలియాస్ సంజీవ వయసు 27 సంవత్సరాలు ఇతను మహానంది మండలం అల్లినగరం గ్రామానికి చెందిన వ్యక్తి ఇతనిపై 9 కేసులు నమోదు అయ్యాయి. షెక్ ఇమ్రాన్ 27 సంవత్సరాలు పట్టణంలోని ఉప్పరిపేటకు చెందిన వ్యక్తి ఇతనిపై 7 కేసులు నమోదు అయ్యాయి. మాల మునిపాటి తిరుమల్లయ్య అలియాస్ తిరుమలేష్ నంద్యాల పట్టణంలోని నివర్తినగర్‌కు చెందిన వ్యక్తి ఇతనిపై 9 కేసులు నమోదు అయ్యాయి. గడిచిన కొన్ని సంవత్సరాల నుంచి ఐదు మంది శారీరక, ఇతర కృరమైన నేరాల్లో పాల్గొని చాల ప్రమాదకరమైన వ్యక్తలుగా మారారు. ఈఐదు మందిని పలుమార్లు క్రిమినల్‌కేసుల్లో నమోదుచేసి రిమాండ్‌కు తరలించినా వీరి ప్రవర్తనలో ఎలాంటి మారు ్ప రాలేదు. సదరు వ విషయంపై జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్‌కు ప్రతిపాదనలు పంపగా కలెక్టర్ అదేశాల మేరకు వీరిపై పిడియాక్టు ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు గురువారం వీరిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. నంద్యాల వన్‌టౌన్ ఎస్‌హెచ్ఓ ఎస్ఐ పి సుబ్బరామిరెడ్డి, టూటౌన్ ఎస్‌హెచ్ఓ, ఎస్ఐ కె హరిప్రసాద్, నంద్యాల త్రీటౌన్ ఎస్‌హెచ్ఓ సిఐ పులిశేఖర్ వీరందరిని అదుపులోకి తీసుకున్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

### పెంచికలపాడులో గడప గడపకు మన ప్రభుత్వం



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

**గూడూరు, సెప్టెంబర్08, ప్రభాతవార్త:** వైఎస్సార్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు క్రమం తప్పకుండా అందుతున్నాయని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జెర్రదొడ్డి సుధాకర్ స్పష్టం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా 59వ రోజు గురువారం మండలంలోని పెంచికలపాడు గ్రామంలో వర్షంలోను ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ మూడేళ్లుగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలతో అని ్నవర్గాల ప్రజలకు ఆర్థిక స్తోమత పెరిగిందన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో ముట్టటించారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు లతమ్మ, ఎంపీపీ కె నునితా, జెడ్పిటీసి మౌలాలి, గూడూరు సింగిల్‌విండో చైర్మెన్ ఎల్లారెడ్డి, ఎంపీడీఓ మాధవిలత, వైసీపి నాయకులు సుంకిరెడ్డి, భాస్కరెడ్డి, మక్బుల్, యు.వెంకటేశ్వర్లు, చికెన్ బాష, రాజు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశించిన భారీ వాహనాలపై చర్యలు నిల్



**నందికొట్కూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** నంద్యాల నుండి నందికొట్కూరు మీదుగా ఇతర ప్రాంతాలకు పోతున్న భారీ వాహనాల వలన రోడ్లు పూర్తిగా దెబ్బతింటున్నాయని అనుమతులు లేకుండా ఇక్కడ తిరుగుతున్న భారీ వాహనాలపై చర్యలు తీసుకోండని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ ఆదేశించిన సంభంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. గడివేముల జిందాల్ ఫ్యాక్టరీ నుండి ప్రతి రోజు సిమెంట్ ఇతర మెటీరియల్ లోడుతో 12 టైర్లు లేదా 24 టైర్ల భారీ వాహనాలు తిరుగుతున్నాయి. ఈ వాహనాలు వెళ్ళే సమయంలో పట్టణంలో ఒకరికి ఒకరు కనపడనంత దుమ్ములేసి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఆ సమయంలో ద్విచక్ర వాహనాలు ప్రమాధానికి గురై మృత్యువాత పడిన వారు కూడ ఉన్నారని, పట్టణంలో భారీ వాహనలు వెళ్ళే సమయంలో ట్రాఫిక్ జామ్ అయి గంటల పాటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సమస్య పరిష్కారించేందుకు అధికారులు చొరవ చూపడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. తెల్లవారుజామున వృద్దులు, ఉద్యోగులు, యువకులు వాకింగ్‌కు వెళ్ళేందుకు భయపడుతున్నారని స్తానికులు అంటున్నారు. జిందాల్ నుండి నంద్యాలకు వెళ్ళేందుకు కోట్లు ఖర్చు పెట్టి రోడ్లు వేశారు. కాని వాహనాలు అలా వెళ్ళకుండా నందికొట్కూరు మీదుగా రావడంతో అసలే అంతంత మాత్రం ఉన్న రోడ్లు గుంతలు పడి ఆటోలు, ద్విచక్ర వాహానాలు నడవలేని పరిస్థితి నెలకొంది. పలుసార్లు దీనిని గమనించిన నందికొట్కూరు ఎమ్మెల్యే భారీ వాహానాల వలన రోడ్లు దెబ్బతింటున్నాయని, అసలు ఆ వాహనాలు ఇలా పోవడానికి అనుమతులు ఉన్నాయా లేక తీసుకోవాలా వీటన్నింటిని పరిశీలించి, నిభంధనలకు విరుద్ధంగా ఇక్కడ తిరిగితే భారీగా జరిమానాలు వేసి తగు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అయిన వారు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో వాహానాలు యథేచ్ఛగా తిరగడంతో రోడ్లు అన్ని దెబ్బతిని గుంతలలో నీరు చేరుకొని అంతా బురదమయం. పాదాచార్యుల భాధలు వర్ణణాతీతం.

## అప్రమత్తంగా ఉండండి... పోలీస్ వారి హెచ్చరిక

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్తః** బంగాళఖాతంలో అల్పపీడనం కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మూడు రోజుల పాటు భారీవర్షం పడింది. ఈనేపథ్యంలో శ్రీశైలం ప్రాజెక్టు డ్యాం ఇన్‌ఫ్లో కారణంగా జిల్లాలోని పోతిరెడ్డిపాడు నీరు అధికమయింది. గాలేరినగరి, అలగనూరు రిజర్వాయర్, వెలుగోడు రిజర్వాయర్ నిండడంతో కింది మద్దిలేరువాగు నుంచి కుందూనదిలోకి వదిలారు. దీంతో కుందూనది పొంగి పొర్లుతుంది. నది సమీపంలోని లోతట్లు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కుందూనది పరివాహక గ్రామాలైన తెల్కపూరి, తోగర్చేడు వంటి గ్రామాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో రెవిన్యూ పోలీస్ అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. చుట్టుపక్కల ప్రజలు అ ప్రమత్తంగా ఉండాలని నంద్యాల సబ్‌డివిజన్ పోలీస్ అధికారి మహేశ్వర్‌రెడ్డి హెచ్చరికలు జారీచేశారు. కుందూనది సమీపంలోని ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.

## ఉగ్రరూపం దాల్చిన వేదావతి



ఉగ్రరూపం దాల్చిన వేదావతి నది

**హొళగుంద, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మార్లమడికి దగ్గర ప్రవహించే వేదావతి (హగరి)నది గురువారం ఉగ్రరూపం దాల్చింది. అనంతపురం జిల్లాలోని బైరవాణితిప్ప సాగునీటి ప్రాజెక్టు నుండి అధికారులు 10గేట్లు ఎత్తి వేదావతి నదికి 66వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశామని అధికారులు తెలిపారు. దీంతో ఆంధ్రా, కర్ణాటక రాకపోకలు స్థంభించిపోయాయి. ఈ సందర్భంగా హొళగుంద ఎస్ఐ అబ్దుల్ జహీర్ నది దగ్గర వెళ్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న వారు నది దగ్గరకు వెళ్లకుండ ఉండడానికి పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. అలాగే నది దగ్గరకు ఎవ్వరు వెళ్లవద్దని ప్రజలకు హెచ్చరించారు.